Tholi Aksharam.com

# తొలి అక్షరం

మా అక్షరమే మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 181 ఆదివారం 19-05-2024 పేజీలు : 5

విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.


నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.

## లోక్‌సభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్..

# అభ్యర్థుల్లో మొదలైన ఆందోళన..!

**హైదరాబాద్:** తిరుగులేదని ఒక పార్టీ భావించింది.. ఒక్క ఓటు కూడా చీలకుండా పక్కాగా పడాలని ఆదేశించింది మరో పార్టీ. కానీ అధిష్టానం ఒకటి తలిస్తే.. కేడర్ మరోలా స్పందించింది. అందుకే రావాల్సిన ఓట్లు పడకపోగా.. ప్రత్యర్థికి చీలిపోయాయి. పార్టీ ఆదేశించినా పెడచెవిన పెట్టి ఆత్మప్రబోధానుసారం ఓటేసి షాకిచ్చింది కేడర్. మొత్తానికి మూడు ప్రధానపార్టీలకు ఇది ఊహించని షాకే. ఇంతకీ ఇదెక్కడ జరిగింది? ఏ పార్టీలకు ఈ అనుభవం ఎదురైంది. ఖమ్మం లోక్‌సభ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీల మధ్య పోటీ నెలకొంది. పోటా పోటీగా ప్రచారం నిర్వహించి, గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నారు మూడు పార్టీల నాయకులు. అధికారంలో ఉన్నాం.. ఆరు గ్యారంటీలు కలిసి వస్తాయని కాంగ్రెస్, ప్రభుత్వ వ్యతిరేకత లాభిస్తుందని బీఆర్ఎస్, మోదీ ప్రభంజనం బీజేపీ ఒక్క అవకాశం ఇవ్వండి చేసిన ప్రచారం తమకు అనుకూలంగా మారుతుందని కాషాయ దళం గెలుపుపై లెక్కలు వేసుకుంటున్నారు. అయితే కొన్ని నియోజక వర్గాల్లో ప్రధాన పార్టీల మధ్య క్రాస్ ఓటింగ్ జరిగిందని ప్రచారం జోరందుకుంది.

క్రాస్ ఓటింగ్ ఎవరికి లాభం ఎక్కడ జరిగింది. పోలింగ్ తీరు, గెలుపు ఓటములపై లెక్కలు వేసుకుంటున్నారు నేతలు. ఖమ్మం జిల్లాలో మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసిన కాంగ్రెస్ అదే ఉత్సాహంతో పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో సత్తా చాటాలని ప్రచారం నిర్వహించింది. ముగ్గురు మంత్రులు ఎమ్మెల్యేలు శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ భారీ మెజార్టీ సాధించాలని టార్గెట్ పెట్టుకున్నారు. ప్రభుత్వ వ్యతిరేకత, ఆరు గ్యారంటీ అమలు చేయక పోవడం, తమకు అనుకూలంగా మారుతుందని బీ ఆర్ ఎస్ విస్తృత ప్రచారం చేసింది. నరేంద్ర మోదీ ప్రభంజనం ఖమ్మం లో బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వండని కమలం పార్టీ నేతలు ప్రచారం చేశారు. ఎన్నికలు ముగిశాయి. ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే లోక్ సభ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో భారీగా క్రాస్ ఓటింగ్ జరిగిందన్న వార్తలు నేతల్లో గుబులు రేపుతోంది. మూడు ప్రధాన పార్టీల మధ్య ఒకరి నుంచి ఒకరికి క్రాస్ ఓటింగ్ జరిగిందంటున్నారు. క్రాస్ ఓటింగ్ పై ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. క్రాస్ ఓటింగ్



ఎవరికి లాభం ఎవరికి నష్టం.. గెలుపు ఓటములపై నేతలు మధ్య చర్చ జరుగుతోంది. ప్రధానంగా కొత్తగూడెం నియోజక వర్గంలో బీఆర్ఎస్ ఓట్లు కాంగ్రెస్, బీజేపీకి క్రాస్ అయ్యాయన్న టాక్ వినిపిస్తోంది. అశ్వరావుపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఓట్లు కొంత మేర బీజేపీకి క్రాస్ అయ్యాయట. టీడీపీ ఓట్లు బీజేపీకి పడాల్సి ఉన్నా, ఆ ఓటు బ్యాంక్ బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు ట్రాన్స్‌ఫర్ అయ్యాయట. వైరా నియోజక వర్గంలో బీఆర్ఎస్ ఓట్లు కాంగ్రెస్ కు క్రాస్ అయ్యాయని అంటున్నారు స్థానిక నేతలు. అటు మధిర నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ కు భారీగా క్రాస్ అయినట్లు ప్రచారం జరుగుతోంది. ఇలా ఒక్కో నియోజక వర్గంలో ఒక్కో విధంగా క్రాస్ ఓటింగ్ జరగడంతో.. ప్రధాన పార్టీ ల నేతలు ఎవరికి ఎంత మేర క్రాస్ ఓటింగ్ జరిగిందని లెక్కలు వేసుకుంటున్నారట. గెలుపు ఓటములపై ఏ ప్రభావం చూపుతుందని మండల, గ్రామ స్థాయి నేతలతో చర్చలు జరుపుతున్నారు.

## ఎన్నికల సంఘం నుంచి రాని అనుమతి...

# తెలంగాణ కేబినెట్ భేటీ వాయిదా

- ఎన్నికల కోడ్ అమల్లో కేబినెట్ భేటీకి ఈసీ అనుమతి కోరిన ప్రభుత్వం
- రాత్రి ఏడు గంటల వరకు ఈసీ నుంచి లేని స్పందన
- రాత్రి వరకు సచివాలయంలోనే వేచి ఉన్న మంత్రులు, అధికారులు
- ఈసీ నుంచి అనుమతి రాకపోవడంతో కేబినెట్ భేటీ వాయిదా




**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశానికి ఎన్నికల సంఘం నుంచి అనుమతి రాలేదు. దీంతో కేబినెట్ సమావేశం వాయిదా పడింది. శనివారం సాయంత్రం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకోవాలని మంత్రివర్గం భావించింది. ఇందుకు సంబంధించి అజెండాను కూడా సిద్ధం చేసింది. కానీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ఈసీ అనుమతి కోరింది. కానీ అనుమతి రాకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు సచివాలయం నుంచి తిరిగి వెళ్లిపోయారు.

ఈసీ నుంచి అనుమతి వచ్చాక కేబినెట్ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. సోమవారం లోగా ఈసీ అనుమతి రాకపోతే మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లి అనుమతి కోరాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈసీ నుంచి ఏ క్షణమైనా అనుమతి రావొచ్చునని మధ్యాహ్నం నుంచి మంత్రులు, అధికారులు సచివాలయంలోనే వేచి ఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు అన్ని విభాగాల అధికారులు కేబినెట్ భేటీకి హాజరయ్యేందుకు కార్యాలయాలకు చేరుకున్నారు. కానీ రాత్రి ఏడు గంటల వరకు ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో కేబినెట్ భేటీ జరగలేదు.

## రాముడిని తలుచుకుంటూ ప్రాణాలు విడిచిన గాంధీ అనుచరులం: ప్రియాంక గాంధీ

- కాంగ్రెస్ పార్టీ హిందూ మతానికి వ్యతిరేకమంటూ బీజేపీ చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టిన ప్రియాంక
- హిందూ చాంపియన్లమని చెప్పుకుంటున్న బీజేపీ పాలనలో గోశాలల పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శలు
- రామ మందిరం ప్రారంభోత్సవానికి హాజరుకాకుంటే హిందువులం కామా? అన్న ప్రియాంక



**ఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక పార్టీ అని బీజేపీ చేస్తున్న ఆరోపణలను ప్రియాంక గాంధీ తిప్పికొట్టారు. రామ మందిరం ప్రారంభోత్సవానికి రానివాళ్లంతా హిందువులు కానట్టేనా? అంటూ ఎదురు ప్రశ్నించారు. ఆఖరి క్షణంలో రాముడిని తలుచుకుంటూ (హేరామ్) అంటూ కన్నుమూసిన గాంధీజీ అనుచరులమని ప్రియాంక గాంధీ చెప్పారు. అలాంటి మమ్మల్ని హిందూ వ్యతిరేకులంటూ మోదీ ఆరోపించడం ఎంతవరకు కరెక్ట్ అని అడిగారు. ఈమేరకు రాయ్ బరేలీలో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రియాంక గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. తమని తాము హిందూ చాంపియన్లమని బీజేపీ వాళ్లు చెప్పుకుంటారని ప్రియాంక గుర్తుచేశారు. అలాంటి పార్టీ ప్రభుత్వం ఉన్న ఉత్తరప్రదేశ్ లో చాలా గోశాలల పరిస్థితి దయనీయంగా ఉందని, కొన్నిచోట్ల గోమాత కళేబరాలను కుక్కలు పీక్కుతింటున్నాయని ఆరోపించారు. హిందూ వ్యతిరేకులమని మోదీ ఆరోపిస్తున్న కాంగ్రెస్ పార్టీ మాత్రం ఛత్తీస్ గఢ్ లో అధికారంలో ఉన్నపుడు గోశాలల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని గుర్తుచేశారు. పొదుపు సంఘాల మహిళల నుంచి ఆవు పేడను డబ్బులు ఇచ్చి కొనుగోలు చేసిందని, తద్వారా వారిని గోవుల పెంపకం దిశగా ప్రోత్సహించిందని ప్రియాంక చెప్పారు.రాయ్ బరేలీ నుంచి పోటీ చేస్తున్న సోదరుడు రాహుల్ గాంధీని గెలిపించాలంటూ ప్రియాంక గాంధీ నిత్యం ప్రచారం చేస్తున్నారు. తమ నానమ్మ ఇందిరా గాంధీ, నాన్న రాజీవ్ గాంధీల కాలం నుంచే తమకు రాయ్ బరేలీతో గట్టి అనుబంధం ఉందని గుర్తుచేస్తున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపొందాక రాహుల్ గాంధీ కూడా సంప్రదాయాలను పాటిస్తారని చెప్పుకొచ్చారు. ఇక, మోదీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ.. యూపీఏ హయాంలో తీసుకొచ్చిన రైట్ టు ఫుడ్ యాక్ట్ కింద కేంద్ర ప్రభుత్వం ఉచిత మిగతా 2లో


## తెలంగాణలో యుద్ధం ఇంకా మిగిలే ఉంది: కేసీఆర్ వ్యాఖ్య

-కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలన్న కేసీఆర్ -ఉద్యమ శక్తులను మరోసారి పునరేకీకరణ చేసి కార్యక్షేత్రానికి రూపకల్పన చేస్తున్నట్టు వెల్లడి -కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్న కేసీఆర్




**హైదరాబాద్:** తెలంగాణలో యుద్ధం ఇంకా మిగిలే ఉందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. రాజకీయ, సామాజిక అంశాల్లో వచ్చిన మార్పులు, రాష్ట్ర ప్రగతి తదితర అంశాలపై తెలంగాణ ఉద్యమకారుడు గోసుల శ్రీనివాస్ యాదవ్ ఎడిటోరియల్ వ్యాసాలతో రూపకల్పన చేసిన 'సన్ ఆఫ్ ద సాయిల్' (భూమి పుత్రుడు) పుస్తకాన్ని కేసీఆర్ శుక్రవారం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ... కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలన్నారు. ఉద్యమ శక్తులను మరోసారి పునరేకీకరణ చేసి కార్యక్షేత్రానికి రూపకల్పన చేస్తున్నట్టు చెప్పారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో భావవ్యాప్తితో ఉద్యమం ఉద్ధృతమైందన్నారు. మరోసారి కవులు, కళాకారులు ఏకం కావలసిన అవసరం ఉందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం తిరోగమనదిశగా తీసుకెళుతోందన్నారు. కర్షకులు, కార్మికులు, నిరుద్యోగులు వివిధ వర్గాలు కాంగ్రెస్ పాలనలో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల తెలంగాణలో ప్రజలకు చిన్న ఇబ్బంది కలగకుండా పాలన చేశామన్నారు. ఈ సందర్భంగా 'సన్ ఆఫ్ సాయిల్' పుస్తక రచయిత గోసుల శ్రీనివాస్ యాదవ్‌ను కేసీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో, తెలంగాణ ప్రగతిని సాధారణ శైలిలో, ప్రజలకు అర్థమయ్యేలా వివరించారన్నారు. త్వరలో ఉద్యమ రచయితలతో ఒక సమావేశం పెట్టుకుందామని, రచయితలకు అన్ని విధాలుగా తోడుగా ఉంటానని, రచయితలు ప్రజల పక్షాన ఉండాలని పిలుపునిచ్చారు.

## ఉచిత బస్సు ప్రయాణం మోడీ జీర్ణించుకోలేకపోతున్నారు: పొన్నం



హైదరాబాద్: మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేయడాన్ని ప్రధాని నరేంద్ర మోడీ జీర్ణించుకోలేకపోతున్నారని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇవ్వడంతో మెట్రో ప్రయాణించే మహిళలు తగ్గిపోతున్నారని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. మోడీ వ్యాఖ్యలపై పొన్న ప్రభాకర్ రీకౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఇంకా కొత్త బస్సులు తీసుకొచ్చిఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లామన్నారు.కొన్ని రాష్ట్రాలలో అక్కడ ఉన్న పరిస్థితుల ఆధారంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని వివరించారు. ఆర్టిసిలో ప్రయాణానికి, మెట్రో ప్రయాణానికి సంబంధం లేదని, ఇప్పటికే మెట్రో భోగీలు పెంచమని విజ్ఞప్తి చేశామన్నారు. ప్రధాని మోడీ రాజకీయ లబ్ధికి సంబంధించిన ఆలోచన చేయడం సరికాదని పొన్నం ప్రభాకర్ చురకలంటించారు.

# రేపు అందరం బిజెపి వస్తాం-దమ్ముంటే అరెస్ట్ చేసుకోండి



**ఢిల్లీ:** ఆప్ నేత, రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్‌పై సోమవారం సీఎం అరవింద్ కేజ్రీవాల్ నివాసంలో ఆయన సహాయకుడు బిభవ్ కుమార్ దాడి చేశారు. దీనిపై స్వాతి ఇచ్చిన పిర్యాదుతో పోలీస్ ను నేడు బిభవ్ కుమార్ ను అరెస్ట్ చేశారు.. దీనిపై ఆ పార్టీ అధినేత , ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు.." మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్, అరవింద్ కేజ్రీవాల్‌ని ఒక్కోక్కరిగా జైల్లో పెట్టి ప్రధాని మోదీ, ఆట ఆడుతున్నారు, నేను నా పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు రేపు మధ్యాహ్నం 12 గంటలకు బీజేపీ ప్రధాన కార్యాలయాని వస్తాం, మీరు ఎవరిని జైలులో పెట్టాలనుకుంటే, వారందరికి ఒకే సారి అరెస్ట్ చేయవచ్చు" అని అరవింద్ కేజ్రీవాల్ అన్నారు."సంజయ్ సింగ్ని జైల్లో పెట్టారు. ఈ రోజు నా సహాయకుడిని(బిభవ్ కుమార్) జైలులో పెట్టారు. ఇప్పుడు రాఘవ్ చద్దా లండన్ నుంచి తిరిగి వచ్చాడు, అతడిని కూడా జైల్లో పెట్టండి. సౌరభ్ భరద్వాజ్‌ని, అతిషిని జైల్లో పెడుతామని చెబుతున్నారు" అని కేజ్రీవాల్ ఎక్స్ వేదిగా ఒక వీడియోను ట్వీట్ చేశారు. అధికార పార్టీ ఆప్ నేతలందర్ని ఎందుకు జైల్లో పెట్టాలనుకుంటుంది..? అని ప్రశ్నించారు.ఢిల్లీలో పేదలకు నాణ్యమైన విద్యను అందించడం, మొహల్లా క్లినిక్‌లని సృష్టించడం, మందులు, వైద్యం అందించడం మా తప్పు అని అన్నారు. తమ నేతల్ని జైలులో పెట్టి ఆప్‌ని తొక్కేయాలని బీజేపీ భావిస్తోందని ఆయన ఆరోపించారు. ఆప్‌ని ఎవరూ నలిపేయలేరు, ఇప్పుడు ఆప్ అనేది ప్రజల గుండెల్లో ఉన్న ఆలోచన అని కేజ్రీవాల్ అన్నారు.రాజ్యసభ ఎంపీ స్వాతి మాలివాల్ కేసులో సీఎం కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి బిభవ్ కుమార్‌కు న్యాయస్థానంలో ఎదురుదెబ్బ తగలింది. ముందస్తు బెయిల్ కోసం ఢిల్లీలోని తీస్ హజారీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పోలీసులు అరెస్ట్ తర్వాత ముందస్తు బెయిల్ దాఖలు చేశారు. అయితే బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది. అదనపు సెషన్స్ జడ్జి సుశీల్ అనుజ్ త్యాగి ఈ పిటిషన్‌ను తిరస్కరించారు. దీంతో బిభవ్ కుమార్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లైంది.

బిభవ్ కుమార్‌ను సాయంత్రం 4:15 గంటలకు అరెస్ట్ చేసినట్లు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అతుల్ శ్రీవాస్తవ న్యాయమూర్తికి తెలియజేశారు. అనంతరం పిటిషన్‌ను కొట్టివేశారు. ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే అరెస్ట్ చేశారని బిభవ్ కుమార్ తరపు న్యాయవాది హరిహరన్ కోర్టుకు చెప్పారు. ముఖ్యమంత్రి కేజ్రీవాల్ నివాసానికి వచ్చి బిభవ్ కుమార్‌ను తీసుకెళ్లారని.. మధ్యాహ్నం 12 గంటల నుంచి స్టేషన్‌లోనే ఉన్నారని తెలిపారు. నోటీసు ఇవ్వకుండా అరెస్ట్ చేసినందుకు బెయిల్ ఇవ్వాలని కోరారు. కానీ వారి అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది.

## ఫిఫ్త్ ఫేజ్‌కు అంతా రెడీ - నేటితో ముగిసిన ఎన్నికల ప్రచారం

2లో

## తెలంగాణకు కావాల్సింది అధికార స్వరాలు కాదు... ధిక్కార స్వరాలు: కేటీఆర్

# రాముడిని తలుచుకుంటూ ప్రాణాలు విడిచిన గాంధీ అనుచరులం: ప్రియాంక గాంధీ

రేషన్ పంపిణీ చేస్తోందని చెప్పారు.అయితే, మోదీ మాత్రం ఈ క్రెడిట్ తనదే అన్నట్లు రేషన్ షాపుల్లో తన ఫొటో పెట్టుకుంటున్నాడని విమర్శించారు. యూపీలో నియామక పరీక్షల పేపర్ లీక్ ఘటనలను ప్రస్తావిస్తూ.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేపర్ లీక్ లను అరికట్టేందుకు కఠినమైన చట్టాలను తీసుకొస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై జీఎస్టీని ఎత్తివేస్తామని, అగ్నివీర్ స్కీమ్ ను రద్దు చేస్తామని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక పార్టీ అని బీజేపీ చేస్తున్న ఆరోపణలను ప్రియాంక గాంధీ తిప్పికొట్టారు. రామ మందిరం ప్రారంభోత్సవానికి రాని వాళ్లంతా హిందువులు కానట్టేనా? అంటూ ఎదురు ప్రశ్నించారు. ఆఖరి క్షణంలో రాముడిని తలుచుకుంటూ (హేరామ్) అంటూ కన్నుమూసిన గాంధీజీ అనుచరులమని అన్నారు.అలాంటి మమ్మల్ని హిందూ వ్యతిరేకులంటూ మోదీ ఆరోపించడం ఎంతవరకు కరెక్ట్ అని అడిగారు. ఈమేరకు రాయ్ బరేలీలో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు.తమని తాము హిందూ చాంపియన్లమని బీజేపీ వాళ్లు చెప్పుకుంటారని ప్రియాంక గుర్తుచేశారు. అలాంటి పార్టీ ప్రభుత్వం ఉన్న ఉత్తరప్రదేశ్‌లో చాలా గోశాలల పరిస్థితి దయనీయంగా ఉందని, కొన్నిచోట్ల గోమాత కళేబరాలను కుక్కలు పీక్కుతింటున్నాయని ఆరోపించారు. హిందూ వ్యతిరేకులమని మోదీ ఆరోపిస్తున్న కాంగ్రెస్ పార్టీ మాత్రం ఛత్తీస్‌గఢ్‌లో అధికారంలో ఉన్నపుడు గోశాలల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని గుర్తుచేశారు. పొదుపు సంఘాల మహిళల నుంచి ఆవు పేడను డబ్బులు ఇచ్చి కొనుగోలు చేసిందని, తద్వారా వారిని గోవుల పెంపకం దిశగా ప్రోత్సహించిందని ప్రియాంక చెప్పారు.రాయ్ బరేలీ నుంచి పోటీ చేస్తున్న సోదరుడు రాహుల్ గాంధీని గెలిపించాలంటూ ప్రియాంక గాంధీ నిత్యం ప్రచారం చేస్తున్నారు. తమ నానమ్మ ఇందిరా గాంధీ, నాన్న రాజీవ్ గాంధీల కాలం నుంచే తమకు రాయ్ బరేలీతో గట్టి అనుబంధం ఉందని గుర్తుచేస్తున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపొందాక రాహుల్ గాంధీ కూడా సంప్రదాయాలను పాటిస్తారని చెప్పుకొచ్చారు. ఇక, మోదీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ.. యూపీఏ హయాంలో తీసుకొచ్చిన రైట్ టు ఫుడ్ యాక్ట్ కింద కేంద్ర ప్రభుత్వం ఉచిత రేషన్ పంపిణీ చేస్తోందని చెప్పారు.అయితే, మోదీ మాత్రం ఈ క్రెడిట్ తనదే అన్నట్లు రేషన్ షాపుల్లో తన ఫొటో పెట్టుకుంటున్నాడని విమర్శించారు. యూపీలో నియామక పరీక్షల పేపర్ లీక్ ఘటనలను ప్రస్తావిస్తూ.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేపర్ లీక్‌లను అరికట్టేందుకు కఠినమైన చట్టాలను తీసుకొస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై జీఎస్టీని ఎత్తివేస్తామని, అగ్నివీర్ స్కీమ్‌ను రద్దు చేస్తామని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.లోక్ సభ ఎన్నికల్లో తాను ఎందుకు పోటీ చేయడం లేదు? అనే విషయమై ఏఐసీసీ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ స్పందించారు. దేశవ్యాప్తంగా పార్టీ తరఫున ప్రచారం చేయడంపై దృష్టి సారించానని... అందుకే పోటీకి దూరంగా ఉన్నట్లు తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ రాజ్ దీప్ సర్దేశాయ్‌కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... రాహుల్ గాంధీతో పాటు తానూ పోటీ చేస్తే బీజేపీకి లబ్ధి చేకూరుతుందని అభిప్రాయపడ్డారు.'నేను గత పదిహేను రోజులుగా రాయ్‌బరేలిలో ప్రచారం చేస్తున్నాను. గాంధీ కుటుంబానికి రాయబరేలీతో ఎంతో అనుబంధం ఉంది. మేం రాయ్‌బరేలీకి వచ్చి వారితో మాట్లాడాలని ప్రజలు భావిస్తున్నారు. రిమోట్ కంట్రోల్ ద్వారా ఇక్కడ ఎన్నికలను గెలవలేమ'ని ప్రియాంక గాంధీ అన్నారు.రాహుల్, తాను... ఇద్దరం లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసి ఉంటే, కనీసం 15 రోజులు తమ నియోజక వర్గాల్లో ప్రచారానికి సమయం కేటాయించాల్సి ఉంటుందన్నారు. అప్పుడు దేశమంతటా ప్రచారం చేయడం కుదరదని తాము భావించినట్లు చెప్పారు.

అయితే భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేస్తారా? అన్న ప్రశ్నకు ఆమె సరైన సమాధానం ఇవ్వలేదు. ఎన్నికల్లో పోటీ చేయాలని తానెప్పుడూ అనుకోలేదన్నారు. అయితే పార్టీ కోసం వారు ఏం చేయమంటే అది చేస్తానని, తాను ఎన్నికల్లో పోరాడాలని ప్రజలు భావిస్తే పోటీ చేస్తానన్నారు.అమేథి, రాయ్‌బరేలీల నుంచి గాంధీ కుటుంబం పారిపోతుందన్న బీజేపీ నేతల విమర్శలను ప్రియాంక గాంధీ కొట్టిపారేశారు. ఈ నియోజకవర్గాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ వదిలిపెట్టదన్నారు. కాంగ్రెస్ కు, ఈ రెండు నియోజకవర్గాలకు మధ్య సంబంధాలు భిన్నమైనవని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లోని వడోదరలో మోదీ ఎందుకు పోటీ చేయడం లేదు? అని ఆమె ప్రశ్నించారు. అంటే మోదీ భయపడుతున్నారా? చెప్పాలన్నారు. అలా అయితే ఆయన గుజరాత్ నుంచి పారిపోయినట్లు అవుతుందన్నారు.

# ఫిఫ్త్ ఫేజ్‌కు అంతా రెడీ - నేటితో ముగిసిన ఎన్నికల ప్రచారం

**-ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు..**
**49 లోక్‌సభ స్థానాలకు పోలింగ్**
**-ఈ నెల 20వ తేదీన జరగనున్న ఎన్నికలు**
**బరిలో నిలిచిన పలువురు ప్రముఖులు**
**-రాహుల్ గాంధీ, స్మృతి ఇరానీ, రాజ్‌నాథ్, ఓమర్ అబ్దుల్లా, పీయూష్ గోయల్**

లోక్ సభకు మొత్తం ఏడు దశలలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే నాలుగు దశల పోలింగ్ పూర్తి అయ్యింది. తాజాగా అయిదో దశ పోలింగ్ ఈ నెల 20న జరగనుంది. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఆయా లోక్‌సభ స్థానాల పరిధిలో ప్రచార పర్వం ముగిసింది.. ముఖ్యంగా అత్యంత కీలమైన ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని 14 ఎంపీ స్థానాలు ఈ విడతలో ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఎంతో చర్చనీయాంశం అయిన రాయ్‌బరేలీ, అమేథీకి కూడా ఈ దశలోనే పోలింగ్‌కి వెళ్తున్నాయి. మొత్తం 695 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ప్రజలు తేల్చబోతున్నారు.

**బరిలో నిలిచిన ప్రముఖులు..**

రాయ్ బరేలీ నుంచి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పోటీ చేస్తుండగా, లక్నో నుంచి మూడో సారి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పోటీ చేస్తున్నారు. అమేథీ నుంచి మరో కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ పోటీలో ఉన్నారు. 2019 ఎన్నికల్లో స్మృతీ ఇరానీ చేతిలో రాహుల్ గాంధీ పరాజయాన్ని చవిచూశారు. అయితే, ఈ సారి మాత్రం కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తున్నారు. ఈ స్థానం నుంచి పలు పర్యాయాలుగా ఎంపీగా ఉన్న సోనియాగాంధీ, రాజస్థాన్ నుంచి రాజ్యసభకు వెళ్లడంతో రాహుల్ గాంధీ పోటీలో నిల్చున్నారు. జమ్మూ కాశ్మీర్, లడఖ్‌తో పాటు ఉత్తర్ ప్రదేశ్‌లో 14 స్థానాలు, మహారాష్ట్రలో 13, పశ్చిమ బెంగాల్‌లో 07, ఒడిశాలో 05, బీహార్‌లో 05, జారండ్‌లో 03 ఎంపీ స్థానాలకు ఐదో దశలో ఎన్నికలను నిర్వహించనున్నారు.

ఉత్తర ప్రదేశ్
అమేథీ: స్మృతి ఇరానీ (బిజెపి) కిషోరి లాల్ శర్మ (కాంగ్రెస్).
రాయ్‌బరేలీ: రాహుల్ గాంధీ (కాంగ్రెస్)
లక్నో: రాజ్‌నాథ్ సింగ్ (బీజేపీ)
కైసర్‌గంజ్: కరణ్ భూషణ్ సింగ్ (బీజేపీ)

బీహార్
హాజీపూర్: చిరాగ్ పాశ్వాన్ (లోక్ జనశక్తి పార్టీ- రాంవిలాస్)
శరణ్: రోహిణి ఆచార్య ( మరియు రాజీవ్ ప్రతాప్ రూడీ
ముజఫర్‌పూర్: రాజ్ భూషణ్ చౌదరి (బీజేపీ)

మహారాష్ట్ర
ముంబై నార్త్: పీయూష్ గోయల్ (బీజేపీ)
ముంబై నార్త్-వెస్ట్: రవీంద్ర దత్తారం వైకర్ (శివసేన)
ముంబై సౌత్: అరవింద్ సావంత్
ముంబై ఉత్తర-మధ్య: ఉజ్వల్ నికమ్ (బిజెపి) మరియు వర్ష గైక్వాడ్ (కాంగ్రెస్)
సంక్షేమం: డాక్టర్ శ్రీకాంత్ షిండే (శివసేన)


జమ్మూ కాశ్మీర్
బారాముల్లా: ఒమర్ అబ్దుల్లా (నేషనల్ కాన్ఫరెన్స్)

# ప్రధాని నరేంద్ర మోదీ మదిలో పీవీ ప్రభాకర్ రావు?

**- ప్రధాని మోదీ చూపు పీవీ నర్సింహారావు కుటుంబంవైపు**
**- పీవీ ప్రభాకర్ రావు కి బీజేపీలో కీలక బాధ్యతలు కలిపించే అవకాశం? - పీవీ కుటుంబ సేవలను గుర్తించిన మోదీ**



**తొలి అక్షరం/తెలంగాణ ప్రతినిధి(సైదులు),మే18:** మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు కు ప్రస్తుత ప్రధాని బీజేపీ ముఖ్య నేత నరేంద్ర మోదీ భారతరత్న అవార్డుతో ఆయన సేవలను గుర్తించడంతో ఇప్పుడు పీవీ నరసింహారావు కుటుంబం పై ప్రధాని నరేంద్ర మోదీ దృష్టి మళ్ళింది.దేశంలో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఐదు సంవత్సరాల పాటు విజయవంతంగా నడిపిన స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు దేశంలో నూతన సరళీకృత ఆర్థిక విధానాలు అమలు చేయడం ద్వారా ప్రధానిగా స్వర్గీయ పీవీ నరసింహారావు అప్పటి ఆర్థిక శాఖ మంత్రి మన్మోహన్ సింగ్ తో దేశఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా స్వర్గీయ పీవీ నరసింహారావు భూసంస్కరణ చట్టం అమలుకు శ్రీకారం చుట్టి వివాదాస్పదంగా మారారు. మాజీ ప్రధాని పివి నరసింహారావు 1977లో వరంగల్ లోక్ సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు.అప్పుడు జనతా ప్రభుత్వం జన ప్రభంజనం సృష్టించింది.1979లో మళ్లీ వరంగల్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి గా పీవీ నరసింహారావు నిలిచారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ అమలు మూలంగా జనతా ప్రభుత్వం గెలిచింది.మళ్లీ రెండున్నర సంవత్సరాల కు 1980లో మధ్యంతర ఎన్నికలు నిర్వహించారు. అప్పుడు స్వర్గీయ మాజీ ప్రధాని కుమారుడు పివి ప్రభాకర్ రావు ఆయన సన్నిహితుడు ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వరరావు తో కలిసి మూడు ఎన్నికలలో పీవీ నరసింహారావు గెలుపు కోసం పనిచేశారు.1980లో లోక్ సభకు జరిగిన ఎన్నికల్లో మళ్ళీ ఇందిరాగాంధీ కాంగ్రెస్ ప్రవచనం తో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయింది.ఇందిరాగాంధీ ప్రభుత్వంలో స్వర్గీయ పీవీ నరసింహారావు విదేశాంగ మంత్రిగా బాధ్యతలుగా స్వీకరించి పనిచేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా దేశ ప్రధానమంత్రిగా స్వర్గీయ పీవీ నరసింహారావు సేవలను గుర్తించిన ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డుని ప్రకటించారు.దీంతో ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటనలో భాగంగా స్వర్గీయ పీవీ నరసింహారావు కుటుంబం ప్రధాని నరేంద్ర మోదీ కలిసి మర్యాదపూర్వకంగా ఆయనకు సన్మానం చేసింది.దీంతో మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు కుమారుడు పివి ప్రభాకర్ రావు మళ్ళీ రాజకీయంగా తెరపైకి వచ్చారు.కేంద్రంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రధానిగా మోదీ మళ్లీ బాధ్యతలు స్వీకరిస్తే పివి ప్రభాకర్ రావుకు కేంద్ర ప్రభుత్వం రాజ్యసభ సభ్యుడుగా గాని రాష్ట్రంలో బీజేపీ పార్టీ పక్షాన కీలక పద్ధతులు అప్పగించే అవకాశం ఉందని సన్నిహిత వర్గాల సమాచారం.ఇప్పటికే బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు కుమార్తె వాణి దేవికి శాసనమండలిలో సభ్యురాలుగా నియమించారు.మొత్తంగా పివి నరసింహారావు కుటుంబం ఇప్పుడు బీజేపీకి అత్యంత సన్నిహితంగా మారిందని విశ్లేషకుల అంచనా.దీంతో స్వర్గీయ పీవీ నరసింహారావు కుమారుడు పివి ప్రభాకర్ రావు రాజకీయంగా ఉజ్వలంగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలు అంటున్నారు.నరేంద్ర మోడీ ద్వారా లభించే ఈ అవకాశంలో పివి కుటుంబం మళ్లీ ఒకసారి రాజకీయంగా తెరమీదకి వచ్చే అవకాశాలు ఉన్నాయని పీవీ అభిమానులు అంటున్నారు.



# తెలంగాణకు కావాల్సింది అధికార స్వరాలు కాదు... ధిక్కార స్వరాలు: కేటీఆర్

**- ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులు కావాలన్న కేటీఆర్**
**- ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల స్థానం నుంచి రాకేశ్ రెడ్డి ఆ ప్రశ్నించే గొంతు అన్న కేటీఆర్**
**- ఉపఎన్నికల్లో మీ మొదటి ప్రాధాన్యత ఓటు రాకేశ్ రెడ్డికి వేసి గెలిపించాలని విజ్ఞప్తి**



**హైదరాబాద్:** తెలంగాణకు కావాల్సింది అధికార స్వరాలు కాదని... ధిక్కార స్వరాలు... ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో పార్టీ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆయన ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా రాకేశ్ రెడ్డి గురించి సుదీర్ఘంగా ట్వీట్ చేశారు.హన్మకొండ జిల్లాలోని సామాన్య రైతు కుటుంబంలో రాకేశ్ రెడ్డి జన్మించారని, బిట్స్ పిలానీలో విద్యాభ్యాసం చేశారని, మేనేజ్‌మెంట్ అండ్ ఎకనామిక్స్‌లో డ్యూయల్ మాస్టర్స్ డిగ్రీ పొందారని తెలిపారు. అమెరికాలో ఏడేళ్ల పాటు పలు అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగం చేసిన రాకేశ్ రెడ్డి.. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టినట్లు తెలిపారు. అద్భుతమైన వాగ్ధాటి, పోరాట పటిమ, ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన రాకేశ్ రెడ్డి.. సమకాలీన రాజకీయాంశాలపై, ఆర్థిక స్థితిగతులపై ప్రముఖ వార్తా పత్రికల్లో ఆర్టికల్స్ రాయడమే కాకుండా నవశకానికి నాంది, ప్రగతి రథ చక్రాలు, ఫిస్కల్ ఫెడరలిజం, ది డాన్ ఆఫ్ న్యూ ఎరా, తెలంగాణ ఎకానమీ లాంటి పుస్తకాలను రచించినట్లు వెల్లడించారు.సివిల్స్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు ఇండియన్ ఎకానమీ, తెలంగాణ ఎకానమీపై గెస్ట్ లెక్చర్లు కూడా ఇచ్చారని... పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే పేద విద్యార్థుల కోసం రాకేశ్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్ అనే ఫ్రీ కోచింగ్ యాప్‌ను రూపొందించి ఉచితంగా అందించారని తెలిపారు. హన్మకొండలో మెగా జాబ్ మేళాలు నిర్వహించినట్లు వెల్లడించారు.టీవీ చర్చల్లో చురుగ్గా పాల్గొని, విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యల, హక్కులపై బలంగా గళం విప్పారని... కరోనా సమయంలో, వరంగల్‌లో వరదలు వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలిచి తన వంతు సహాయాన్ని అందించారని వెల్లడించారు. ఇండస్ ఫౌండేషన్ ద్వారా ఓరుగల్లులో కూచిపూడి, పేరిణి లాంటి నృత్య కళలను, పల్లె సంస్కృతులను, సాహిత్యాన్ని, మన జానపద కళారూపాలను పరిరక్షించడం కోసం ఎంతగానో కృషి చేస్తున్నట్లు తెలిపారు.కేసీఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న రాకేశ్ రెడ్డి.. ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి సరైన చాయిస్‌గా పేర్కొన్నారు. యువకుడు, ఉన్నత విద్యావంతుడు, ప్రశ్నించేతత్వం, లోతైన విషయ పరిజ్ఞానం ఉన్న రాకేశ్ రెడ్డి గారిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే.. పట్టభద్రుల గొంతుకగా నిలుస్తారు.

# ఆగ్రాలో తాజ్ మహల్‌కు గట్టి పోటీగా నిలిచిన తాజా కట్టడం!

**- పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్న 193 అడుగుల భారీ పాలరాతి కట్టడం**
**- ఆధ్యాత్మిక గురువు పూరణ్ ధనీ స్వామీజీ మహరాజ్ గౌరవార్థం రూపుదిద్దుకున్న సమాధి - 1904లో మొదలైన నిర్మాణ పనులు ఎట్టకేలకు పూర్తి**



ఆగ్రా పేరు చెప్పగానే అందరికీ 17వ శతాబ్దం నాటి ప్రఖ్యాత కట్టడం, ప్రపంచ ఏడు వింతల్లో ఒకటైన తాజ్ మహల్ గుర్తొస్తుంది. కానీ ఇప్పుడు ఆగ్రాకు కేవలం 12 కిలోమీటర్ల దూరంలోనే రూపుదిద్దుకున్న ఓ 193 అడుగుల భారీ కట్టడం తాజ్ కు పోటీగా నిలుస్తోంది! అదే రాధాస్వామి భక్తి మార్గానికి బాటలు పరిచిన ఆధ్యాత్మిక గురువు పరమ్ పురుష్ పూరణ్ ధనీ స్వామీజీ మహరాజ్ పాలరాతి సమాధి! ఆగ్రాలోని దయాల్ బాగ్ ప్రాంతంలో ఉన్న సోమీబాగ్ కాలనీలో ఆయన అనుచరులు దీన్ని నిర్మించారు. నిత్యం తాజ్ మహల్ సందర్శనకు వచ్చే వేలాది మంది పర్యాటకులు ఇప్పుడు సోమీబాగ్ లో నిర్మించిన ఈ కట్టడం నిర్మాణ కౌశలాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారు. ఎందుకంటే.. తాజ్ లాగే దీన్ని కూడా పూర్తిగా పాలరాయితోనే నిర్మించారు. రాజస్థాన్ లోని మక్రానా, జోధ్ పూర్ నుంచి తెప్పించిన పాలరాయిని దీని నిర్మాణానికి ఉపయోగించారు.అయితే తాజ్ మహల్ నిర్మాణానికి సుమారు 22 ఏళ్లు పడితే పూరణ్ ధనీ స్వామీజీ మహరాజ్ సమాధి నిర్మాణానికి ఏకంగా వందేళ్లకుపైగా పట్టడం గమనార్హం. 1904లో నిర్మాణ పనులు ప్రారంభించగా ఎన్నో అవాంతరాల కారణంగా అవి నిలిచిపోయాయి. 1922 నుంచి తిరిగి మొదలుపెట్టగా అవాంతరాలు దాటుకుంటూ ఇప్పుడు దాదాపుగా పూర్తయ్యాయి. ఇంకా తుదిమెరుగులు దిద్దుతున్నారు. ముఖ్యంగా 31.4 అడుగుల ఎత్తైన, గుండ్రటి బంగారు పూత గుమ్మటం తాజ్ మహల్ గుమ్మటంకన్నా పెద్దదని దీని నిర్మాణదారులైన పూరణ్ ధనీ స్వామీజీ మహరాజ్ అనుచరులు చెప్పారు. ఈ గుమ్మటాన్ని దాని స్థానంలో అమర్చేందుకు ఢిల్లీ నుంచి ఓ భారీ క్రేన్ ను తీసుకొచ్చినట్లు వివరించారు. యూపీ, పంజాబ్, కర్ణాటకతోపాటు విదేశాల్లో లక్షలాది మంది రాధాస్వామి ధ్యాత్మిక మార్గాన్ని అనుసరిస్తున్నారు.

# అబ్బే సమయం పెంచటం లే..



**హైదరాబాద్:** మెట్రో రైలు ప్రయాణ సమయంలో ఎలాంటి మార్పు లేదని సంబంధిత అధికారులు స్పష్టం చేశారు. తాజాగా మెట్రో సమయాన్ని పొడిగిస్తూ.. రాత్రి 11.45 గంటలకు మెట్రో రైలు నడుస్తుందన్న వార్తలను తోసిపుచ్చింది. అలాగే ప్రతి సోమవారం ఉదయం 5.30 గంటలకు తొలి మెట్రో ప్రారంభం కానుందన్న వార్త కూడా ఫేక్ అని కొట్టిపారేశారు. మెట్రో రైళ్లు యథావిధిగా ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు నడుస్తాయని స్పష్టం చేశారు.ఈ కొత్త సమయాలను అమలు చేయడం లేదని. ప్రతి శుక్రవారం రాత్రి 11.45 గంటల వరకు, ప్రతి సోమవారం ఉదయం 5.30 గంటలకు మెట్రో రైళ్ల రాకపోకలను కేవలం పరిశీలించామన్నారు. దీనిపై ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. ప్రస్తుతం ప్రయాణికుల రాకపోకలు, రైళ్లు, ట్రాక్‌ల నిర్వహణపై మాత్రమే పరిశీలన జరుగుతోందని స్పష్టం చేశారు. ప్రయాణికులు అనవసర గందరగోళానికి గురికావద్దని సూచించారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డి, అల్లుడు రాజశేఖరరెడ్డిపై కేసు

**హైదరాబాద్:** మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై కేసు నమోదైంది. పేట్ బషీరాబాద్‌లో రెండున్నర ఎకరాల స్థలం వివాదంలో మల్లారెడ్డిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మల్లారెడ్డితో పాటు ఆయన అల్లుడు మర్రి రాజశేఖరరెడ్డిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.స్థలం వివాదంలో జోక్యం చేసుకోవడంతో పాటు, ల్యాండ్‌లో ఫెన్సింగ్ కూలగొట్టి దౌర్జన్యం చేశారని బాధితులు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మామాఅల్లుళ్లకు మద్దతుగా వెళ్లిన పలువురు అనుచరులపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

# తొలి పలుకు

**అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.**



పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# నాసిరకమైన రోడ్డు పనులు చేస్తున్న సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- బీజేపీ మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్**



**తొలి అక్షరం/దంతాలపల్లి,మే18:** దంతాలపల్లి మండల కేంద్రంలో చిన్న చెరువు కట్ట మరమ్మతులు,నాసిరకమైన రోడ్డు పనులు చేస్తున్న సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ అన్నారు.దంతాలపల్లి మండల కేంద్రం నుండి కొమ్ములంచ గ్రామానికి తారు రోడ్డు వేయవలసి ఉండగా సదరు కాంట్రాక్టర్ సగం పని మధ్యలో వదిలేసి సంవత్సరం కాలం గడుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని అయన ఆరోపించారు. సంబంధిత కాంట్రాక్టర్ చేపట్టిన పనులు కూడా పూర్తిస్థాయిలో నాసిరకంగా ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేయడం వల్లనే చెరువు కట్టకు పెద్ద గండి పడింది అన్నారు.దంతాలపల్లి చిన్న చెరువు కట్టపై ఇప్పుడున్న పరిస్థితుల్లో కనీసం నడిచే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కట్ట రహదారి మొత్తం బురదమడుగు అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల అధ్యక్షులు సందెల శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి దాసరి మురళి,మండల కోశాధికారి చిన్నాల ప్రవీణ్,చీకటి చిన్న మహేష్,ఒర్రే ఉమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**- జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న జడ్పీటీసి కామిరెడ్డి శ్రీలత**





**తొలి అక్షరం/తెలంగాణ బ్యూరో(సాంబ),మే18:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ కార్యాలయం నందు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ కంచర్ల చంద్రశేఖర రావు అధ్యక్షతన జరిగిన జిల్లా జడ్పీ సర్వ సభ్య సమావేశంలో బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బూర్గంపాడు మండలం లోని పలు గ్రామాల లో ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆమె అధికారులను ఆమె కోరారు.సీజనల్ వ్యాధుల నివారణ వర్షాకాలం ఏర్పడే వంటి కీలకమైన అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలలో ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లని ఆమె అన్నారు.దోమల నివారణకు ముందుగానే ఆయా ప్రాంతాల గురించి దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.దోమల అధికంగా ఉండే ప్రాంతాలలో శిబిరాలు పెట్టడం ఫాగింగ్ చేయడం మలేరియా బాల్స్ స్ప్రే చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నారు.పల్లెలలో ప్రతి గ్రామాల్లో పారిశుద్ధ్యం ఉండేలా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు,పలు శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ నుండి వయా పర్వతగిరి గవిచర్ల మీదుగా వరంగల్ వరకు బస్సు వేయాలి



**తొలి అక్షరం/పర్వతగిరి,మే18:** తొర్రూర్ నుండి వయా పర్వతగిరి గవిచర్ల వరంగల్ కు డేఅవుట్ ఒక బస్సును తొర్రూర్ డిపో నుండి నడిపించాలని జమాల్ పురం గ్రామవాసి జిల్లా కనకయ్య డిపో డిఎం ని కోరారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ...ఉదయం 8 తరువాత సాయంత్రం ఆరు తర్వాత వయా గవిచర్ల, సోమవారం,పర్వతగిరి మీదుగా ఒక్క బస్సుకుడ లేదన్నారు.ఉదయం కాలేజీకి వెళ్లే పిల్లలు సాయంత్రం వేళ ఈ గ్రామాల మీదుగా వచ్చే ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.

గవిచర్ల,పర్వతగిరి మధ్యలో ఉన్న గ్రామాల ప్రజలు తొర్రూర్ వెళ్ళుటకు బస్సు సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారనీ తెలిపారు.కావున ఈ రూట్లో తొర్రూరు డిపో నుండి బస్సు నడిపించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 331 ఆరాధన బ్రహ్మోత్సవాలు

**- బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**



**తొలి అక్షరం/ తొర్రూర్ రూరల్,మే18:** వైశాఖ శుద్ధ దశమి జగద్గురు శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 331వ ఆరాధన మహోత్సవ సందర్భంగా తొర్రూర్ మండల కేంద్రంలోని కంఠాయపాలెం రోడ్డు పాటీ మీద శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో స్వామివారికి జరుపబడిన నిత్య కైంకర్యాలు సుప్రభాత సేవ మూలవిరాట్ లకు పంచామృత అభిషేకాలు, నూతన పట్టు వస్త్రాలు, ప్రత్యేక అలంకరణ పూజ కార్యక్రమాలు చేపట్టారు. తీర్థాయనం గణాధిపతి పూజ పుణ్యాహవాచనం,పంచ బ్రహ్మ అదిదేవత బ్రహ్మ కలశ స్థాపన ఆవాహన పూజ కార్యక్రమాలు చేపట్టారు. దేవస్థాన ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రామగిరి విక్రమ్ శర్మ ఆచార్యులచే కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో కమిటీ సభ్యులు,ఆలయ నిర్వహణ శాశ్వత నిధి కమిటీ అధ్యక్షులు కల్లూరి నాగేంద్ర చారి,ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి పూర్ణాచారి,కోశాధికారి అలుగోజు చంద్రశేఖర ఆచారి, ఉపాధ్యక్షులు బోగోజు సదానంద ఆచారి,పబ్బోజు వెంకటాచారి, సహాయ కార్యదర్శులు అబ్బనపురి పూర్ణాచారి,రాగి శ్రీనివాస చారి,గజ్జెల గా వెంకటేశ్వర్లు, తొర్రూర్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కల్లూరు కుశాల్,జిల్లా కార్యదర్శి చెన్నోజు విజయకుమార్, కల్లూరి శ్రీనివాస చారి,బుల్లోజు హరిమోహన్ ఆచారి,రుద్రోజు వీర బ్రహ్మచారి,ఇటికెలా రాంబాబు,రామగిరి భాస్కరాచారి,పూసాల భాస్కరాచారి, గ్రామ సమస్త ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్**



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే18:** రానున్న పట్టభద్రుల ఖమ్మం వరంగల్ నల్లగొండ ఉప ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇతర వామపక్ష భావజాల సంస్థలు మేధావులు బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ పిలుపునిచ్చారు.శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామ చంద్రనాయక్ పిలుపు మేరకు మండలంలోని పడమటి గూడెం వంతడుపుల గోపాతండా నర్సింహులపేట కొమ్ములవంచ గ్రామాల పరిధిలో పట్టబద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఉద్యోగుల కోసం మల్లన్న గత కొద్ది సంవత్సరాలుగా నిరుద్యోగుల సమస్యల పైన అధికార బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని వారు పేర్కొన్నారు. కేసీఆర్ అవినీతి పైన గొంతు ఎత్తిన వ్యక్తి మల్లన్న ఓటు వేసి గెలిపిస్తే ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రజా గొంతుకగా నిలుస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి,వివిధ గ్రామ పార్టీల అధ్యక్షులు ఉప్పల్లయ్య,రామకృష్ణ, రాజేందర్ నాయక్,కమటం వెంకన్న,మల్లయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ గౌడ్,దేవీలాల్ నాయక్, యాకన్న, శ్రీకాంత్,లింగన్న,ఉపేందర్,రామన్న,రమేష్, అనిల్, ప్రతాప్, ఉపేందర్, సోమిరెడ్డి,మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జీతాలను సకాలంలో బ్యాంక్ ఖాతాలో జమ చేయాలి

**- సింగరేణి డైరెక్టర్,జిఎం,సివిల్ అధికారులకు వినతిపత్రాలు అందజేసిన ఐఎఫ్టియు నాయకులు**



**తొలి అక్షరం/పినపాక,మే18:** సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు,ఎస్ఎంఎస్ ప్లాంట్,ఉద్యానవన కాంట్రాక్ట్ కార్మికులకు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు, ప్రైవేటు కన్వీనెన్స్ వాహన డ్రైవర్లకు,ఓబి వర్కర్లకు ప్రతి నెల 7వ తేదీలోగా సింగరేణి యాజమాన్యమే కాస్త చొరవచూపి వారి వారి బ్యాంక్ ఖాతాలలో జీతభత్యాలు జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు)ఆధ్వర్యంలో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో సింగరేణి డైరెక్టర్ పా (పర్సనల్ అడ్మినిస్ట్రేటివ్ అండ్ వెల్ఫేర్) ఎన్వికే శ్రీనివాస్ కి,డైరెక్టర్ ఈఅండ్ఎండి సత్యనారాయణ రావు కు ,డైరెక్టర్ పిపిజి వెంకటేశ్వర రెడ్డి కి,జిఎం సివిల్ టి సూర్యనారాయణ కు పర్చేజ్ అధికారులకు,సెంట్రల్ లేబర్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు నాయకులు ఏ మంగీలాల్ విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సింగరేణి వ్యాప్తంగా వివిధ గనులు డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సివిల్ మరియు పర్చేజ్ టెండర్లకు సంబంధించి ఎక్కువ విభాగాలలో కార్మిక చట్టాల నిబంధనల ప్రకారం ప్రతి నెల 7వ తేదీ కల్లా వేతనాలు చెల్లించాల్సి ఉంది కానీ,ఎక్కువమంది కాంట్రాక్టర్లు బిల్లులు కాలేదని మరొకటి కారణం చెబుతూ 15వ తేదీ నాటికి కూడా వేతనాలు చెల్లించదం లేదు, దీంతో కాంటాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.కోల్ బెల్ట్ ప్రాంతాలలో మూడవ తేదీ నుండి పదవ తేదీ వరకు కార్మికుల ఆర్థిక లావాదేవీలు నడుస్తాయన్నది అందరికీ తెలిసిందే, ఈ సమస్యకు పరిష్కార మార్గంగా సింగరేణి యాజమాన్యమే కాస్త చొరవ చూపి ప్రతి నెల 7వ తేదీ కల్లా సంబంధిత కాంటాక్ట్ కార్మికుల బ్యాంక్ ఖాతాలలో సింగరేణి యాజమాన్యమే నేరుగా జమ చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. వేతనాలు చెల్లింపులో ఎన్నో ఆధునిక పోకడలకు శ్రీకారం చుట్టిన సింగరేణి లో ఈ సమస్య అసాధ్యం ఏమీ కాదని కూడా గుర్తు చేస్తున్నామన్నారు. అలాగే తమ నెలవారి మొత్తం సంపాదన సి ఎం పి ఎఫ్, పెన్షన్ రికవరీ పోను నికర సంపాదనకు సంబంధించి బ్యాంక్ ఖాతాలో జమ వివరాలతో కూడిన జీతపు పే స్లిప్స్ సదరు కాంట్రాక్టర్లు ఎక్కువ శాతం కాంట్రాక్ట్ కార్మికులకు అందజేయదం లేదన్నారు.దయచేసి సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులందరికీ ప్రతినెల ఏడవ తేదీ నాటికి జీతాలు చెల్లించే విధంగా విధిగా పే స్లిప్స్ (జీతపు చిట్టిలు)అందజేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామ న్నారు. అలాగే ఈ క్రింది సమస్యలు కూడా పరిష్కరించాలని మనవి చేయుచున్నాము. సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులందరికీ 2024 మార్చి 31వ తేదీ వరకు జమ వివరాలతో కూడిన సి ఎం పి ఎఫ్ పాస్ బుక్ లు అందజేయాలి. విధులకు గైర్హాజరు పేరుతో యాజమాన్యం విధిస్తున్న అమానవీయ పెనాల్టీ సర్క్యులర్ ఎత్తివేయాలి. ఈ కార్యక్రమంలో మంగీలాల్,ఉప్పల శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహాసీల్దార్ నాగరాజు



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే18:** ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం తహాసీల్దార్ నాగరాజు వంతడుపుల ఎక్స్ రోడ్ ఐకెపి కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ...అకాల వర్షాలకు కురూసున్న సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు ప్రతి గ్రామంలో భద్రత మరింత కట్టుదిట్టం చేస్తున్నామని దీన్ని ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు గాను ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ తగు జాగ్రత్త లు తీసుకోవాలని ఐకెపి సిబ్బంది కి సూచించారు.

ప్రభుత్వం ద్వారా ప్రతి రైతు తమ వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలవద్దనే విక్రయించాలని రైతులకు సూచించారు.ధాన్యం విక్రయంలో దళారులను నమ్మిమోసపోవద్దని అన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద తూకం చేసే హమాలీలకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపిఎం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య



**తొలి అక్షరం/పర్వతగిరి,మే18:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారంలో వసంత అనే వివాహిత ఉరి వేసుకుని శనివారం ఆత్మహత్య చేసుకుంది.వివరాలలోకి వెళితే రాయపర్తి మండలం వెంకటేశ్వర పల్లె గ్రామ మాజీ సర్పచ్ గూబ ఎల్లయ్య వెంకటయ్య కుమార్తె వసంత కుటుంబ కలహాలతో మధ్యాహ్నం ఒంటిగంటకు చున్నితో ఫ్యాన్ కు ఉరివేసుకొని వసంత చనిపోయినట్లు స్థానికులు తెలిపారు.ఈ విషయంపై పర్వతగిరి పోలీస్ లు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వడ్డెకొత్తపల్లి గ్రామంలో చట్టాలపై ప్రజలకు అవగాహన సదస్సు

**- కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తొర్రూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సరిత**

**- అప్పీల్ పెట్టుకున్న బాధితులకు ఉచితంగా న్యాయసేవలు అందిస్తాము**




**తొలి అక్షరం/పెద్దవంగర,మే18:** పెద్దవంగర మండలంలోని వడ్డెకొతపెల్లి గ్రామంలో తొర్రూర్ కోర్ట్ వారు ఏర్పాటుచేసిన ప్రజా అవగాహనా సదస్సులో జర్జీ సరిత మాట్లాడుతూ మండల న్యాయ సేవ సంస్థ చైర్మన్ గా చేస్తున్న న్యాయవ్యవస్థ మీ అందరి మధ్యలోకి వచ్చి మీకు కొన్ని చట్టాల మీద అవగాహన కల్పించడానికి మేము ఈ గ్రామానికి రావడం జరిగింది మండల న్యాయ సేవాధికార సంస్థ కూడా నేను రంజేస్తుంటాము మేము చైర్మన్ గా అందులో వర్క్ చేసుకుంటాను మీకు కొన్ని చట్టాల మీద అవగాహన కల్పించడానికి చట్టాల పైన ప్రతి ఒక్క పౌరుడు అవగాహన కలిగి ఉండాలని కల్పించడానికి ఈరోజు మేము ఇక్కడికి రావడం జరిగింది లేబర్ కార్డు తీసుకున్న వాళ్లకి ఏమేమి లబ్ది చెందుతుంది అనేది మీ అందరికి అవగాహన ఉందా లేదా అన్నారు.కార్డు తీసుకున్న వాళ్లకి ఏదయినా కారణం చేత మరణించిన వారి కుటుంబానికి ఇన్సూరెన్స్ వస్తుంది పేద కుటుంబములో ఉన్నటువంటి మహిళకి గర్భవతి అయి డెలివరీ అయినా కూడా హాస్పిటల్ ఖర్చులకు డబ్బులు ఇవ్వడం జరుగుతుంది.అందుకోసం ప్రతిఒక్కరికి లేబర్ కార్డు లేబర్ ఆఫీస్ కి లేదా మీసేవ సెంటర్కి వెళ్లి అప్లయ్ చేసుకోవాలి అన్నారు. ముఖ్యముగా యువత గంజాయి డ్రగ్స్ చెడు అలవాట్లకు బానిసై తప్పుదారి పట్టకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని వారి ప్రవర్తనలో మార్పు కనిపించినట్లయితే వెంటనే జాగ్రత్త పడాలని అన్నారు.ఎవరైతే 18 సంవత్సరాలు నిండని పిల్లలు ఉన్నారో వారిని పనిలో పెట్టుకున్న వారికి కఠిన కారాగారా శిక్షలు ఉంటాయి 18 సంవత్సరాల నిండకున్న కూడా పెళ్లిళ్లు చేసిన వారికి తల్లిదండ్రులు కూడా నేరస్థులు అవుతారు చట్టం ప్రకారం నేరం ఇటుక బట్టీలలో పని చేస్తున్న వారి పై న కేసులు రిజిస్టేషన్ అవుతాయి వారు కోర్ట్ చుట్టూ తిరగాలి కొంతమంది కేసులు పెట్టిన తర్వాత షాప్లు బందు చేసుకొని వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బార్ కౌన్సిల్ అధ్యక్షులు ప్రవీణ్ రాజ్ ,న్యాయవాదులు, స్థానిక ఎస్సై మహేష్, పంచాయతీ కార్యదర్శి మురళి,వడ్డెకొత్తపల్లి మాజీ సర్పంచ్,ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరు గొమ్ముల ప్రవీణ్ రావు,కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్ రైతు సమన్వయ కమిటీ మల్లికార్జున చారి,మాజీ వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్ యువజన సంఘాల నాయకులు ఎర్రగొల్ల రమేష్,చట్టు యాకన్న,పాక అనిల్, గుమ్మడవెల్లి వెంకటేశ్వర్లు, ఒద్ది రాంమూర్తి, కొంత యాకన్న,కన్నె సత్యనారాయణ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పందించిన హృదయానికి కృతజ్ఞతలు

**- రంగాపురం బాలకృష్ణ గౌడ్**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే18:** తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామంలో ఇటీవల గడ్డి మందు తిని దాదాపు 200 పైన గొర్రెలు చనిపోయిన విషయం మన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి విషయం తెలియగానే వెంటనే స్పందించి బాధితులతో వీడియోకాల్ మాట్లాడి వారికి తక్షణ సహాయంగా ఒక్కో గొర్రెకు వెయ్యి రూపాయల చొప్పున 1000సుమారుగా 2 లక్షల రూపాయలు ప్రకటించి ప్రభుత్వం నుండి ఒత్తిడిచేసి సహాయం అందేవిధంగా చూస్తానని భవిష్యత్తులో అండాగా వుంటానని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలు కందాల ఉపేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పుల ఉపేందర్ రెడ్డి, రంగాపురం బాలకృష్ణ గౌడ్, పేర్ల కొమరయ్య, పేర్ల సంపత్, పేర్ల గణేష్, నరేష్, బిక్షం, సైదులు, నాగయ్య, వేల్పుల మల్లయ్య, గుండాల సైదులు జంపాల రమేష్, మందుల ఎల్లయ్య, శ్రీరంగం దినేష్ సామా వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో సిపిఎం సీనియర్ నేత వెంకటాచారి మృతి నివాళులర్పించిన సిపిఎం శ్రేణులు




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే18:** మండల పరిధిలోని హైదర్ సాయి పేట గ్రామానికి చెందిన సిపిఎం శాఖ సభ్యుడు సీనియర్ నాయకుడు చింతోజు వెంకటాచారి గుండెపోటుతో శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు మృతి వార్త తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సిపిఎం శ్రేణులు వెంకట చారి బౌతికయాన్ని సందర్శించి భౌతికయంపై అరుణ పతాకం కప్పి నివాళులు అర్పించారు.అనంతరం అంతిమయాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమ్ము శ్రీను మాట్లాడుతూ కామ్రేడ్ వెంకటాచారి తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచే వరకు పార్టీ పట్ల అంకితభావంతో పనిచేశాడని ఆయన మృతి పార్టీకి తీరనిలోటని ఆయన అన్నారు.

కార్యక్రమం లో సిపిఎం మండల నాయకులు అంగిరేకుల నరసయ్య తుళ్లూరు నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ మట్ట కరుణశ్రీ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ దాసరి మహేందర్ పుసులూరి వీరభద్రం భూక్య వెంకన్న బోడ బాలు బోడ ధర్మా టిఆర్ఎస్ మండల నాయకులు మట్ట కృష్ణారావు తమిర వెంకటరెడ్డి కాంగ్రెస్ నాయకులు దాసరి భద్రయ్య కుర్నవేల్లి మోహన్ రావు షేక్ ఖాదర్ షేక్ కళామీ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లలు దాటిన వ్యాపారం.. రష్యా సైనికుల కాళ్లకు బీహార్ మహిళలు చేసిన బూట్లు..!

**బీహార్:** క్లిష్టమైన భౌగోళిక, వాతావరణ పరిస్థితుల్లో నిత్యం ప్రమాదాలను ఎదుర్కొంటే సాగే విధుల్లో ఉండే సైనికులకు రక్షణ కల్పించడంతో పాటు సౌకర్యవంతంగా ఉండే వస్తువులు అవసరమవుతాయి. ఇందుకోసం అన్ని దేశాలు ప్రత్యేక రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగాలను కూడా నిర్వహిస్తున్నాయి.సామాన్యుల అవసరాలకు.. సైనికుల అవసరాలకు మధ్య చాలా తేడా ఉంటుంది. క్లిష్టమైన భౌగోళిక, వాతావరణ పరిస్థితుల్లో నిత్యం ప్రమాదాలను ఎదుర్కొంటే సాగే విధుల్లో ఉండే సైనికులకు రక్షణ కల్పించడంతో పాటు సౌకర్యవంతంగా ఉండే వస్తువులు అవసరమవుతాయి. ఇందుకోసం అన్ని దేశాలు ప్రత్యేక రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగాలను కూడా నిర్వహిస్తున్నాయి. భారత సైనికావసరాల కోసం 'డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్' సహా అనేక సంస్థలు ఉన్నాయి. సియాచిన్ వంటి అత్యంత శీతల వాతావరణంలో పహారా కాసే సైనికుల కోసం ప్రత్యేక బలవర్ధక ఆహారం సహా అనేక పరికరాలను ఈ సంస్థ రూపొందించి అందిస్తూ ఉంటుంది.ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకు అంటే..! గత రెండేళ్లుగా ప్రపంచంలో యుద్ధంలో మునిగిన రెండు దేశాల గురించి అందరికీ తెలుసు. 2002లో రష్యా %-% ఉక్రెయిన్ దేశాల మధ్య మొదలైన యుద్ధం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇరువైపులా ఆస్తి, ప్రాణ నష్టాలు సైతం జరుగుతూనే ఉన్నాయి. కొత్తగా సైనిక అవసరాలు కూడా పెరుగుతున్నాయి. రష్యా సైనికుల కోసం ఆ దేశం ఎన్ని వస్తువులు తయారు చేసి ఇస్తున్నా.. యుద్ధం నేపథ్యంలో తయారీ సామర్థ్యం మించి అవసరాలు ఏర్పడుతుంటాయి. అలాంటప్పుడు తమ అవసరాలకు తగ్గట్టు తయారు చేసి అందజేసే నమ్మకమైన సంస్థలకు, దేశాలకు ఆర్డర్లు ఇస్తుంటాయి. ఇప్పుడు రష్యన్ ఆర్మీ ధరించే బూట్ల తయారీ విషయంలో ఇదే జరిగింది. వారి అవసరాలకు తగిన విధంగా బూట్లు తయారు చేసి అందజేసే కాంట్రాక్టును భారతదేశంలో బీహార్కు చెందిన ఓ ప్రైవేట్ సంస్థ కైవసం చేసుకోవడం ఒకెత్తయితే.. ఆ సంస్థలో పనిచేసే సిబ్బందిలో 70 శాతం మంది మహిళలే కావడం మరో విశేషం.

బీహార్ రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో రాష్ట్ర రాజధాని పాట్నాతో పాటు హాజీపూర్ ఒకటి. తాజాగా ఈ నగరం



అంతర్జాతీయ మార్కెట్లో స్థానం సంపాదించుకుంది. రష్యన్ సైన్యంతో పాటు యురోపియన్ మార్కెట్ అవసరాలను తీర్చే అనేక రకాల బూట్లు, డిజైనర్ షూ లు ఇక్కడ తయారవుతున్నాయి. అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలతో.. మేడిన్ ఇండియా ఉత్పత్తుల సత్తా ఏంటన్నది ప్రపంచానికి చాటి చెబుతోంది. హాజీపూర్కు చెందిన ప్రైవేట్ కంపెనీ "కాంపిటెన్స్ ఎక్స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్" రష్యన్ ఆర్మీ కోసం బూట్లు తయారు చేస్తోంది.2018లో ప్రారంభించిన ఈ సంస్థలో ప్రస్తుతం 300 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారిలో 70 శాతం మంది మహిళలేనని కంపెనీ జనరల్ మేనేజర్ శివ్ కుమార్ రాయ్ తెలిపారు. కంపెనీ ప్రారంభించినప్పటి నుంచి క్రమక్రమంగా మహిళల సంఖ్య పెరుగుతూ వచ్చిందని ఆయన వివరించారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలన్న లక్ష్యంతో ఈ సంస్థను ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. రష్యన్ సైనికుల అవసరాల కోసం సేఫ్టీ షూ (బూట్లు) తయారు చేయడంతో పాటు యూరప్ మార్కెట్ మార్కెట్ అవసరాలకు తగిన డిజైనర్ ఫుట్వేర్ కూడా తాము తయారు చేస్తున్నామని తెలిపారు.రష్యా సైన్యం అవసరాల గురించి రాయ్ మాట్లాడుతూ.. అక్కడి భౌగోళిక, వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని దీర్ఘకాలం మన్నికతో పాటు రక్షణ కల్పించేలా బూట్లను తయారు చేశామని చెప్పారు. అక్కడ శీతాకాలంలో సైబీరియా సహా చాలా ప్రాంతాల్లో -40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలతో అతి శీతల వాతావరణం ఉంటుందని, మంచుతో కప్పుకుపోయిన మార్గాల్లో నడవడం వల్ల జారిపడిపోయే ప్రమాదం ఉంటుందని అన్నారు. అందుకే అతి శీతల వాతావరణానికి తగిన మెటీరియల్తో పాటు తేలికగా ఉండేలా.. అదే సమయంలో జారి పడిపోకుండా మంచి గ్రిప్ కలిగి ఉండేలా బూట్లను తయారు చేశామని రాయ్ వివరించారు. గతేడాది రూ.100 కోట్ల విలువైన 15 లక్షల జతల బూట్లను ఎగుమతి చేశామని, వచ్చే ఏడాది తమ వ్యాపారాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.కంపెనీ ఫ్యాషన్ విభాగం హెడ్ మజ్హార్ పల్లూమియా మాట్లాడుతూ.. యురోపియన్ మార్కెట్ అవసరాలకు తగిన లగ్జరీ డిజైనర్ ఫుట్వేర్ తయారుచేస్తున్నామని తెలిపారు. వాటిని ఇప్పటికే ఇటలీ, ఫ్రాన్స్, స్పెయిన్, యూకే వంటి దేశాలకు వాటిని ఎగుమతి చేస్తున్నట్టు వెల్లడించారు. అలాగే బెల్జియన్ కంపెనీతో ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని, త్వరలో ఆ దేశానికి కూడా ఎగుమతి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. యురోపియన్ కంపెనీలు సహా విదేశీ సంస్థలు తొలుత తాము తయారు చేసిన వస్తువుల పట్ల పెద్దగా ఆసక్తి చూపలేదని, అయితే తాము కొన్ని శాంపిళ్లను పంపిన తర్వాత వాటిని బాగా ఇష్టపడ్డారని తెలిపారు.

తాము ఈ ఉత్పత్తులను ఎలా తయారు చేస్తున్నామో తెలుసుకోవాలన్న కుతూహలంతో కొన్ని కంపెనీలు వచ్చే నెలలో బీహార్కు రానున్నాయని వెల్లడించారు. నిజానికి బీహార్ వంటి వెనుకబడి రాష్ట్రంలో ఫ్యాషన్ ఉత్పత్తుల తయారీ అన్నది పెద్ద సవాలు అని, అయితే సంస్థ వ్యవస్థాపకుల దూరదృష్టి, ప్రభుత్వ తోడ్పాటుతో తాము ముందుకు దూసుకెళ్తున్నామని తెలిపారు.

# మానవత్వంతో జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన నెమరుగోమ్ములు శైల రావు



**తొలి అక్షరం/పెద్దవంగర,మే18:** పెద్దవంగర మండలంలోని కోరిపెల్లి గ్రామంలో గత కొద్దిరోజుల క్రితం విద్యుత్ షాకుతో అకాల మరణం చెందిన తాళ్లపెల్లి నవీన్ కుటుంబాన్ని మానవత్వంతో వారి కుటుంబానికి తోచిన సహాయం అందచేసిన నెమరుగోమ్ములు శైల రావు వారు మాట్లాడుతూ...నవీన్ మరణం కుటుంబానికి తీరని లోటు ఇద్దరు చిన్న పిల్లలు భార్య నిత్యం భార్య పిల్లలతో గడిపే నవీన్ మరణాన్ని కుటుంబ సభ్యులు మరువలేకపోతున్నారు.వారి కుటంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా అండదండలు గా ఉంటూ అన్ని ఆదుకుంటారాని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరిపెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊట్ల వీరారెడ్డి,కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు చట్టు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ రాజు యాదవ్



**తొలి అక్షరం/పర్వతగిరి,మే18:** పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన ఊరుగొండ బక్కయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం అందించిన వడ్లకొండ మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్. ఈ కార్యక్రమంలో పట్టాపురం వెంకట్ రాజ్,దాడి సదానందం, వల్లందాసు చిన్న రంగయ్య,జుట్టుకొండ కోటి, కన్నె సాంబయ్య పొడిసెట్టి దేవేందర్, మద్దెబోయిన రాజయ్య,గుర్రాల సదానందం,చందసాని అశోక్, మచ్చర్ల సందీప్, కందికొండ దేవేందర్, జుట్టుకొండ నాగయ్య చిన్న,కొంగ యాకయ్య, మహమ్మద్ యాకూబ్ పాషా, మార్త కృష్ణ, దాడి వినయ్, బైరి మహేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల19న నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవంతం చేయండి



**తొలి అక్షరం/పర్వతగిరి,మే18:** ఈ నెల19న వర్ధన్నపేట నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పర్వతగిరి మండల అధ్యక్షుడు ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి అన్నారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వర్ధన్నపేట నియోజకవర్గం సమావేశానికి వస్తున్నారనీ తెలిపారు.ఈ నెల 27న జరుగు పట్టభద్రుల ఉప ఎన్నికల మన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ముఖ్య కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారు.కావున పర్వతగిరి మండలంలోని ప్రజా ప్రతినిధులు మండలంలోని ముఖ్య నాయకులు, జడ్పిటిసిలు, ఎంపీపీ,వైస్ఎంపీపీ, సొసైటీ చైర్మన్లు,మాజీఏఎంసీ డైరెక్టర్లు,రైతుబంధు కోఆర్డినేటర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు,ఉప సర్పంచ్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, సోషల్ మీడియా వారియర్స్, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ప్రశ్నించే గొంతుకను చట్టసభకు పంపించాలి

**- తీన్మార్ మల్లన్న టీం పెద్దవంగర మండల అధ్యక్షులు గరిగంటి నవీన్**



**తొలి అక్షరం/పెద్దవంగర,మే18:** ప్రశ్నించే గొంతుక ను చట్టసభకు పంపించాలనీ తీన్మార్ మల్లన్న టీం పెద్దవంగర మండల అధ్యక్షులు గరిగంటి నవీన్ అన్నారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 27న జరగబోయే వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి,గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తీన్మార్ మల్లన్న టీం సభ్యులు సైనికుల కష్టపడి పని చేసి చట్టసభకు పంపించాలన్నారు.

## ఎడిటోరియల్

# సుప్రీం ఆదేశాలతోనైనా..

రాష్ట్రంలో బరితెగించి సాగిస్తున్న ఇసుక అక్రమ తవ్వకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్పందన స్వాగతించదగినది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి), సుప్రీం ఆదేశాలకు వ్యతిరేకంగా జరుగుతున్న చట్ట విరుద్ధ ఇసుక అక్రమ మైనింగ్ నిరోధానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వివిధ సర్కారీ విభాగాల అధికారులు సభ్యులుగా కమిటీలు ఏర్పాటు కావాలని, అవి సుప్రీం వేసిన కమిటీల్లా పని చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే కోర్టు ధిక్కరణతో పాటు క్రిమినల్ చర్యలూ ఎదుర్కోవాల్సి ఉంటుందని న్యాయస్థానం గురువారం మధ్యంతర ఉత్తర్వులివ్వడం మంచిదే. కమిటీలు నాలుగు రోజుల్లో అన్ని ఇసుక రీచ్‌లనూ సందర్శించి అక్రమ తవ్వకాలను ఆపించాలని ఆదేశించింది. కాగా కేసు విచారణ సందర్భంగా ఇసుక అక్రమాలపై వెలుగులోకి వచ్చిన విషయాలు కోర్టులపైనా, చట్టాలపైనా, వ్యవస్థలపైనా రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతమాత్రం గౌరవం లేదని తెలియజేస్తున్నాయి. నిషేధిత ప్రాంతాల్లో భారీ యంత్రాలతో మైనింగ్ వద్దని గతేడాది మార్చి 23న ఎన్‌జిటి ఇచ్చిన తీర్పును రాష్ట్ర సర్కార్ నేలకేసి కొట్టి తన పని తాను చేసుకుపోయిందని సాక్ష్యాధారాలతో సహా సుప్రీం దృష్టికొచ్చింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల ప్రత్యక్ష తనిఖీల్లోనూ ఉల్లంఘనలు బయట పడ్డాయని ఆ విభాగాలు కోర్టుకు నివేదిక సమర్పించాయి. ఇసుక అక్రమాలు ప్రభుత్వ అండతోనే జరిగాయనడానికి ఇంతకంటే ఏం కావాలి? అందుకే సుప్రీం అంతలా రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం చెందాల్సి వచ్చింది.

ఎ.పి.లో అక్రమ ఇసుక దందా కొంత మంది రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, కాంట్రాక్టర్లకు, అధికారులకు కాసులు కురిపిస్తోందన్నది పచ్చి నిజం. వైసిపి సర్కారు వచ్చీరాగానే ఇసుక మైనింగ్‌ను కొన్ని నెలలపాటు నిలిపేసింది. టిడిపి హయాంలో ఇసుక అక్రమాలు జరిగాయని, తాము వాటిని సరిచేసి ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం తెస్తామని తొలుత ఆన్‌లైన్ సిస్టం ప్రవేశపెట్టింది. తదుపరి అక్రమాలు ఆగలేదన్న పేరిట రాష్ట్ర వ్యాప్తంగా ఒకటి రెండు ప్రైవేటు కంపెనీలకు మైనింగ్ కాంట్రాక్టులిచ్చింది. ఈ చర్యతో గుత్తాధిపత్యం నెలకొంది. ఇసుక ధరలు అమాంతం పెరిగిపోయాయి. ఒకప్పుడు ట్రాక్టర్ ఇసుక ఇంటికి చేర రూ.1,500-2,000 ఉన్నది కాస్తా ఐదారు వేలు దాటింది. సామాన్యులు ఇసుక కొనలేని పరిస్థితి నెలకొంది. ఇసుకను కొన్ని నెలలు ఆపడం వలన సుమారు కోటి మందికిపైగా ఉన్న భవన నిర్మాణ కార్మికులకు, నిర్మాణరంగంపై ఆధారపడ్డ ఇతర కార్మికులకు పనుల్లేక పస్తులుండాల్సిన దుర్గతి పట్టింది. కొన్ని చోట్ల కార్మికులు ఆత్మహత్యలకు సైతం పాల్పడ్డ హృదయవిదారక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇప్పటికీ సక్రమంగా ఇసుక అందుబాటులో లేక ప్రజలు నానా ఇబ్బందులూ పడుతున్నారు.ఈ కాలంలో అనుమతుల్లేని అక్రమ ఇసుక తవ్వకాలకు హద్దూ పద్దూ లేదు.

సుప్రీంకు గనుల శాఖ ఇచ్చిన నివేదిక ప్రకారం చూసినా.. 30 వేలకుపైన ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయంటే పరిస్థితి ఎంత భయానకమో అర్థమవుతుంది. ఎఫ్ఐఆర్‌లపై తీసుకున్న చర్యలు శూన్యం. గతంలో ఎన్‌జిటి ఆదేశాలపై కలెక్టర్లు ఇసుక రీచ్‌లను పరిశీలించి అక్రమాలేవీ లేవని అబద్ధపు రిపోర్టులిచ్చారు. కళ్లముందు విచ్చలవిడి ఇసుక దోపిడీ జరుగుతున్నా వ్యవస్థలు కళ్లు మూసుకున్నాయి. ఇక ఇసుక మాఫియా దాష్టీకాలకు, దౌర్జన్యాలకు, దాడులకు లెక్కే లేదు. ప్రశ్నించిన వారిని హతమార్చిన దారుణాలూ ఉన్నాయి. ప్రభుత్వంలోని పెద్దల అండదండలు లేకుండా ఇటువంటి అరాచకాలు జరగవు. రాజ్యం మద్దతుతో సాగుతున్న అక్రమ ఇసుక మైనింగ్ ఆగాలంటే న్యాయస్థానాల జోక్యం తప్ప మరో గత్యంతరం లేదు. సుప్రీం ఆదేశాలను అమలు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమే. కోర్టు నిరంతర పర్యవేక్షణ ఉంటే తప్ప అక్రమాలకు ముకుతాడు పడదు. ఇసుకాసురులపై కఠిన చర్యలు తీసుకుంటేనే వ్యవస్థలపై ప్రజల్లో విశ్వాసం కలుగుతుంది. సహజ వనరులు ప్రకృతి మానవాళికి ఇచ్చిన వరం. అవసరాలకనుగుణంగా పరిమితంగా వాడుకోవాలి. లాభాపేక్ష, కార్పొరేటీకరణలతో విచ్చలవిడిగా తోడేస్తే నీటి వనరుల గమనానికి, పర్యావరణానికి హానికరం. ఈ విధ్వంసాన్ని కట్టడి చేసి భావి తరాల కోసం సహజ వనరులను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. సుప్రీం ఉత్తర్వులతోనైనా ప్రభుత్వం, అందరూ ఆ వైపు కదలాలి.

# మోడీ ఆఖరి ఉక్రోషాల అర్థమేంటి?

"జానపద కథల్లో శక్తులన్నీ కలసి ఎవరికో పట్టం కట్టాలని చూసినట్టు భారత దేశంలో, పాలక వ్యవస్థలన్నీ కలసి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాన్ని మూడోసారి ప్రతిష్టించడానికి పథకాలు వేస్తున్నాయి. ఎన్నికలలో ఓటు వేసి గెలిపించవలసిన ప్రజలను మానసికంగా సిద్ధం చేయాలనుకుంటున్నాయి. ఇప్పుడు ఆయన మూడవసారి అధికారంలోకి రావడం అసాధ్యమని తెలిసినా అదే మోత సాగించడంలో పరమార్థం అదే. ఎలాగూ గెలిచే మోడీని ఎదుర్కోవడం వృథా అని నీరిపోయడం అందులో భాగమే. తెలుగు నాట సీనియర్ మాజీ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు కూడా అదే తరహాలో మోడీని మోయడం అనివార్యమని నమ్ముతూ ఆ ప్రచారానికి ఊతమిస్తున్నారు. గత పదేళ్ల నుంచి మోడీకే వత్తాసునిస్తున్న ముఖ్యమంత్రి జగన్ కూడా బిజెపి జోలికి పోకుండా తన వంతు సహాయం అందిస్తున్నారు. జాతీయ మీడియా దాదాపుగా మోడియాగా మారిపోగా తెలుగు మీడియా కూడా ప్రాంతీయంగా తమకు నచ్చిన వారికి మద్దతిస్తూ జాతీయ స్థాయిలో బిజెపికి అనుకూలమైన రాగాలే వినిపిస్తున్నది. ఏతావాతా బిజెపి హ్యాట్రిక్ విజయం గురించి వారికన్నా ఎక్కువగా ఈ శక్తులు ప్రచారం చేస్తున్నాయి. వామపక్షాలు గానీ, బిజెపి ఎన్‌డిఎకు వ్యతిరేకంగా ఏర్పాటైన 'ఇండియా' దండగమారి ప్రయత్నమనీ, వామపక్షాలు ఏదో సైద్ధాంతికంగా వ్యతిరేకించడం తప్ప చేయగలిగింది లేదనీ అహోరాత్రులు అపహాస్యం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలుగా పోరాడటం సహజంగా జరుగుతుందనే కనీస ప్రజాస్వామిక సంప్రదాయాన్ని కూడా భరించలేకపోతున్నాయి. నిజంగానే ఇది చాలా విడ్డూరమైన పరిస్థితి. 'మోడీ బిల్డప్‌నే మోయడం అవసరమా?' శీర్షికతో ఇదే కాలమ్‌లో మొన్న ఏప్రిల్ 5న వ్యాసం ఇదీ. ఇప్పుడొక్కసారి వెనక్కు తిరిగి చూస్తే ఎవరో ఏదో అనడం కాదు. ఆ మోడీనే తనను తాను సమర్థించుకోలేక సతమతమవుతున్న స్థితి. ఎ.పి, తెలంగాణలలో పోలింగ్ ముగిసిపోయింది గనక ప్రజల తీర్పు లెక్కింపు జరిగేలోగా కళ్ల ముందు నడుస్తున్న చరిత్ర సూటిగానే చెప్పుకోవచ్చు.

**ఎవరైనా అనుకున్నారా?**

హిందూ ముస్లిం మధ్య తేడా చూపితే నేను ప్రజా జీవితానికి అనర్హుణ్ణవుతానని మోడీ మీడియా ముందు వాపోతారనీ అటూ ఇటూ తిప్పి మాట్లాడతారనీ ఎవరైనా అనుకున్నారా? బహుశా చెప్పినా చాలా మంది నమ్మి వుండేవారు కారేమో! 2002 గుజరాత్ మారణహోమంపై మీడియా ప్రశ్నలు దాటేయడమేగాక చర్చ నుంచి లేచిపోయిన మోడీ ఇప్పుడు తనే ఆ ప్రస్తావన తెచ్చి మరీ మాట్లాడుతున్నారు. గోద్రా అల్లర్లకు తనను బాధ్యుడుగా చిత్రించడం చాలా బాధ కలిగించినందువల్లనే అలా చేశానని ప్రకటిస్తున్నారు. నిజానికి వాటిని గోద్రా అల్లర్లు అనడం సంఘ పరివార్, బడా మీడియా కలసి చేసిన కుట్ర. గోద్రాలో రైలు బోగీ దగ్ధం, కొంతమంది భక్తులు మరణించడం అందరినీ కలచివేసింది. తర్వాత అంతకు కొన్ని వేల రెట్లు భయానకమైన హత్యాకాండ, మహిళలపై, పిల్లలపై హింస కొనసాగింది. మోడీ ముఖ్యమంత్రి కాగా ఆయన సహాయకుడుగా హోంశాఖ చూసిన వ్యక్తి అమిత్ షా. ఆ పరిస్థితి చక్కదిద్దక పోగా ఆ మారణకాండ మంటలు చల్లారక ముందే ముందస్తు ఎన్నికల కోసం వెంటబడి మళ్లీ గద్దెక్కి కూర్చున్న నేపథ్యం మోడీది. నేరుగా అంబానీలే ఆయనను గుజరాత్‌లో పుట్టిన అపర గాంధీగా ఆకాశానికెత్తారు. గుజరాత్‌లో గాంధీ, ధీరూభాయి అంబానీ, మోడీ పుట్టారని అనిల్ అంబానీ కీర్తించినప్పుడే ఆయన కార్పొరేట్ ముద్దుబిడ్డ అని తేలిపోయింది. భారత ప్రధాని కాలేకపోయినా భారతరత్నతో సరిపెట్టుకోవలసి వచ్చిన అద్వానీ ఎన్నికలలో దేశాన్ని ఆకర్షించలేకపోతున్నారని అప్పటికే అర్థమైపోయింది. 2004లో యుపిఎ అధికారంలోకి వచ్చిన కొద్ది కాలానికే ఆయన పాకిస్తాన్‌లో జిన్నాను పొగిడారనే పేరిట అద్వానీపై చర్య తీసుకుని పక్కన పెట్టారు. అయినా ఆ తర్వాత ఎలాగూ నెగ్గలేని 2009 ఎన్నికల్లో తనను ప్రధాని అభ్యర్థిగా ప్రకటించి ఒక తంతు ముగించారు. ఇక రామ రథయాత్రికుని రాజకీయ పాత్ర చాలదని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ గుర్తించిన పిదపనే మోడీని రంగంలోకి దింపారు. నాగపూర్-ముంబాయి లింకుతో జరిగిన పని ఇది.

**చంద్రబాబు గతం, జగన్ ప్రస్తుతం**

ఇక్కడ చంద్రబాబు లింకు కూడా చెప్పుకోవలసి వుంటుంది. బలం లేకున్నా మాయాజాలంతో మొదటిసారి ఈ దేశ ప్రధాని పదవి చేపట్టి 13 రోజులకే దిగిపోయిన వాజ్‌పేయి 1998లో 13 నెలలు కొనసాగి మళ్లీ తిరిగి రాగలిగారంటే చంద్రబాబు, టిడిపి ఇచ్చిన మద్దతే తొలి కారణం. ఎందుకంటే 1990లో అద్వానీ రథయాత్ర తర్వాత ఎన్టీఆర్ బిజెపితో తెగతెంపులు చేసుకున్నారు. అంతకు ముందు వారికి కేటాయించిన సీట్లు కూడా వామపక్షాలతోనే పంచుకున్నారు. 1994 ఎన్నికల్లో ఉభయ కమ్యూనిస్టులకు కలసి 34 స్థానాలు వచ్చాయి. తను నిలదొక్కుకోవడానికి మొదట్లో వామపక్షాల మద్దతుపైనే ఆధారపడిన చంద్రబాబు 1998 ఎన్నికల తర్వాత హఠాత్తుగా ప్లేటు మార్చి అటు దూకారు. ప్రాంతీయ పార్టీలు బిజెపితో చేతులు కలపడం అప్పుడే మొదలైంది. 2004లో ఘోర పరాజయం పాలైన తర్వాత 2009లో మారానని ప్రకటించి మళ్లీ 2014లో అటే అడుగులు వేశారు. మోడీకి సారీలు చెప్పి మరీ పొత్తు కుదుర్చుకున్నారు. ఇదేదో జగన్ దుర్మార్గాలను ఎదుర్కొనడం కోసమే చంద్రబాబు బిజెపితో కలిశారని సమర్థించే కొందరు మిత్రులు తెలుసుకోవలసిన ఇటీవలి చరిత్ర ఇది. ఖచ్చితంగా చెప్పాలంటే 1999-2024 మధ్య ఆరుసార్లు జరిగిన వివిధ ఎన్నికలలో కేవలం 2009 ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే వామపక్షాలు టిడిపితో కలసి పోటీ చేశాయి. ఇక జగన్ వైసిపి విషయానికి వస్తే కాంగ్రెస్‌తో విడగొట్టుకుని ప్రాంతీయ పార్టీగా ఏర్పడిన తర్వాత ఆయన బిజెపికే దగ్గరగా వున్నారు. పాలక పార్టీల ఎన్నికల రాజకీయాలలో తన ఓటు బ్యాంకు బిజెపితో నేరుగా పొత్తు పెట్టుకుంటే నిలవదని ఆయనకు తెలుసు. అలాగే హిందూత్వ రాజకీయాలతో దేశాన్ని పాలించే బిజెపికి కూడా అది కుదిరే పని కాదు. అందుకే ఎన్నికలలో మాత్రం వేరుగా పోటీ చేస్తూ ముందూ వెనకా కలిసే వ్యవహరిస్తుంటారు. కనుక చంద్రబాబు, జగన్ ఇద్దరికీ కామన్ పాయింట్ ఇదే. పొత్తు పార్టీలు తొత్తు పార్టీలూ అని సిపిఎం అంటున్న మాట ఇదే. దేశంలో ఎక్కడికన్నా ఎ.పి లోనే బిజెపికి ఎక్కువ సీట్లు వుంటాయని మాజీ ఎం.పి ఉండవల్లి అరుణ్‌కుమార్ ఎప్పుడూ అంటుంటారందుకే.

**ఎ.పి, తెలంగాణలకు అన్యాయం :** చంద్రబాబు వెంటబడి బిజెపితో పొత్తు పెట్టుకున్నా తర్వాత ఉమ్మడి ప్రణాళిక కూడా లేకుండా ప్రచారంలో ఎన్ని పిల్లిమొగ్గలు వేశారో, జెండాలు వద్దంటూ స్థానికంగా టిడిపి కార్యకర్తలు పక్కన పెట్టించారో చూశాం. ముస్లిం రిజర్వేషన్ల విషయంలో ఈ తేడా మరీ బాహాటంగా కనిపించింది. ఆ రిజర్వేషన్లు తొలగిస్తామని మోడీ, అమిత్ షాలు పదేపదే ప్రకటించడమే గాక సవాళ్లు విసురుతుంటే నేను కాపాడతానని జగన్ గట్టిగా చెప్పవలసి వచ్చింది. చంద్రబాబు కూడా అదే చెప్పినా బిజెపితో కలవడం వల్ల మైనార్టీ వర్గాలలో కొంత సందేహం తప్పలేదు. పైగా అది ఆయన పార్టీ అభిప్రాయమే గానీ మాకు సంబంధం లేదని అమిత్ షా ఒకటికి రెండుసార్లు స్పష్టం చేశారు. స[illegible]రాంద్రీ శ్రీనివాసన్ మోడీపై, బిజెపి మత రాజకీయాలపై, చంద్రబాబు పిల్లిమొగ్గల గురించి నిరంకుశ పోకడల గురించి ప్రశ్నలు వేస్తే జవాబు ఇవ్వలేక తంటాలు పడ్డారు. ఇక జగన్ కూడా 'ఆ ఒక్కటి దక్క%#%' అన్నట్టే మాట్లాడారు. ఆగర్భ శత్రువుల్లా పోట్లాడుకునే ఈ ఇద్దరూ రాహుల్ గాంధీ మోడీ కన్నా మెరుగని తామెప్పుడూ చెప్పలేదని ఒకటికి రెండుసార్లు వివరణ ఇచ్చుకున్నారు. చంద్రబాబు అయితే మోడీ క్రియాశీల నాయకత్వం కింద ఎన్‌డిఎ ఏర్పడినట్టు ఉమ్మడి ప్రకటనలో పదేపదే ప్రకటించారు. తన విజన్ 2020 పక్కన పెట్టిన మోడీని విజనరీ నాయకుడని కీర్తించారు. మోడీ ఇద్దరు నేతలతోనూ ఆడాల్సిన రాజకీయ క్రీడే ఆడారు. జగన్ పేరు ప్రస్తావించకుండా వైసిపిని, రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం ద్వారా టిడిపికి కాస్త ఊరట కలిగించారు. వాస్తవానికి వారిద్దరి మీద, తద్వారా ఏపి మీద కూడా పెత్తనం చేయడమే మోడీ విధానం లక్ష్యం. ఉత్తరాదిన వచ్చే స్థానాలు తగ్గుతూ దక్షిణాన అసలే ఠికాణా లేదు గనక వీరిని ముందుంచుకుని పబ్బం గడుపుకోవాలన్న ప్రయాస మాత్రమే. ఇంత బాహాటంగా కనిపించకపోయినా తెలంగాణలోనూ కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌ల మధ్య బిజెపి రాజకీయం సాగిస్తున్నది. బిఆర్‌ఎస్ కాంగ్రెస్‌లో కలసిపోతుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ పార్టీలోకి వచ్చేస్తాడని. ఆగష్టు సంక్షోభం తప్పదనీ రకరకాల మాటలతో రాజకీయ టక్కుటమార విద్యలు ప్రదర్శిస్తున్నారు బిజెపి నేతలు. జూన్ 2న విభజన చట్టం గడువు ముగిసిపోతుంటే ఇప్పటికీ ఏదీ ఒక కొలిక్కి రాని పరిస్థితి. తాజాగా రేవంత్ రెడ్డి ఎ.పి భవనాలు వంటివి స్వాధీనం చేసుకోవాలని, అన్ని అంశాలు పరిష్కరించాలని అన్నట్టు వార్తలొచ్చాయి. కానీ ఓట్ల లెక్కింపు జూన్ నాలుగు గనక ఎ.పిలోనూ కేంద్రంలోనూ ఏం జరిగేది ఆ తర్వాతనే చూడగలం.

**సడలిన విశ్వాసం సంకేతాలు**

తాత్కాలిక మనుగడ కోసం కోరి ధృతరాష్ట్ర కౌగిలి ఆశ్రయించిన తెలుగు రాష్ట్రాల నేతలు, వారి పనుపున బిజెపి భజనగీతాలు పాడిన తెలుగు మీడియా ధిపతులు ఇప్పుడైనా కళ్లు తెరుస్తారా? జాతీయ మీడియాలో కొందరైనా దీన్ని గుర్తిస్తుంటే అంతర్జాతీయ మీడియా మోడీ బిజెపిల సర్కస్‌లను సూటిగానే బహిర్గత పరుస్తున్నది. మోడీపై విదేశీ మీడియా కుట్రలంటూ గగ్గోలు కూడా మొదలైంది. ప్రగతిశీల శిబిరానికి దగ్గరగా వున్నా మోడీ మోతలో ఊగిసలాడిన మీడియా వర్గాలు కూడా కొంత సవరించుకుంటున్నాయి. ఆఖరుకు మోడీనే ముస్లింల విషయంలో సంజాయిషీ ఇచ్చినట్టు నటించాల్సి వచ్చింది. అదానీ పేరు కూడా ప్రస్తావించాల్సి వచ్చింది. కొంతమంది తొందరపాటుతో దీనిపై సూత్రీకరణలు మొదలెట్టారు గానీ అదీ తొందరపాటే. మోడీ మాటల్లో నిజాయితీ ఎంత మాత్రం లేదు. అయినా వారణాసిలో నామినేషన్ సందర్భంగా రాజ్యాంగంపై ఆయన చేసిన ప్రమాణ స్వీకారానికి అటూ ఇటు పవన్ కళ్యాణ్, చంద్రబాబు హాజరు వేయించుకుని రావడం ఇందుకు నిదర్శనం. ఎవరికీ మెజార్టీ రాకూడదనేది తమ ఆకాంక్ష అని వైసిపి అంటున్నా మొగ్గు మోడీ వైపేనన్నది నిస్సందేహం. ఇప్పటికే 70 శాతం భారతీయులు ఓటేసే ప్రక్రియ పూర్తయింది. మిగిలిన చోట్లనైనా బిజెపి ఆధిక్యత నిలుస్తుందా అనేది సందేహాస్పదంగా వుంది. అయినా మోడీనే మోయడానికి వీరు సిద్ధం కావడం ఆశ్చర్యకరం. తెలుగు రాష్ట్రాల కీలక నేతల అవకాశవాదాలు ఎలా వున్నా దేశ ప్రజలూ రాష్ట్ర ప్రజలూ కూడా మత రాజకీయాలను, నిరంకుశ పోకడలనూ ఆమోదించడం లేదనేది స్పష్టం. జూన్ నాలుగున గానీ దీని పూర్తి సన్నివేశం అర్థం కాదు. అది కూడా అనిశ్చితినే తెస్తుందా అనే ప్రశ్న కూడా వుండనే వుంటుంది.

# వ్యవసాయ విద్యుత్-కొత్త డిస్కాం-పర్యవసానాలు




కమిషన్ ఇచ్చిన చార్జీల ఉత్తర్వు ప్రకారం 2024-25లో రాష్ట్రంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌కు 11299 మి.యూ అవసరం. ఎల్.టి, హెచ్.టి కేటగిరీలలో వ్యవసాయానికి, అనుబంధ కేటగిరీలకు కలిపి మొత్తం 18279 మి.యూ అవసరం. కమిషన్ నిర్ధారణ ప్రకారం డిస్కాంలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లభించే సంప్రదాయేతర, ఆర్.ఇ 17578 మి.యూ. ఇందులో సెప్టెంబరు నుండి వచ్చే ఏడాది మార్చి వరకు 'సెకి' నుండి లభించే సౌర విద్యుత్ 3204 మి.యూ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లభించే జల విద్యుత్ కలిపి ఇది 21452 మి.యూ అని కమిషన్ నిర్ధారించింది. 'సెకి' సరఫరా చేసే విద్యుత్‌తోనే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అవసరాన్ని తీర్చాలంటే కొత్త డిస్కాంకు 2026-27 నుండే సాధ్యమవుతుంది. రాష్ట్రంలో మొత్తం వ్యవసాయ, దాని అనుబంధ కేటగిరీలను కొత్త డిస్కాం పరిధిలోకి తెస్తే, దానికి ఇంకా అదనంగా విద్యుత్ అవసరమవుతుంది. కొత్త డిస్కాం కింద చేయబోయే ఏర్పాటును బట్టి ప్రస్తుత డిస్కాంలపై దాని ప్రభావం ఎలా ఉంటుందనేది పరిశీలించాల్సి వస్తుంది. ప్రస్తుత డిస్కాంల కిందనున్న కేటగిరీలను కొత్త డిస్కాం పరిధిలోకి తీసుకు వచ్చిన మేరకు ప్రస్తుత డిస్కాంల డిమాండు తగ్గుతుంది. ఆ మేరకు పంపిణీ నష్టాలు కూడా తగ్గి, అవి కొనుగోలు చేసే ఆర్.ఇ శాతంగా పెరుగుతుంది. 2027-28 నుండి ప్రస్తుత మూడు డిస్కాంలు కనీసం ఏ మేరకు ఆర్.ఇ కొనుగోలు చేసి తీరాల్సి వస్తుందనేది ఆ సంవత్సరం నుండి అమలులోకి వచ్చే విధంగా భవిష్యత్‌లో కమిషన్ జారీ చేసే ఆర్‌పిపిఓపై ఆధారపడి ఉంటుంది.కొత్త డిస్కాం పరిధిలోకి తెచ్చే కేటగిరీల డిమాండు మేరకు ప్రస్తుత డిస్కాంల డిమాండు తగ్గుతుంది. ఆ విధంగా మిగులు విద్యుత్ పెరిగిన మేరకు థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని తగ్గించి, ఆ మేరకు కొనుగోలు చేయని విద్యుత్‌కు స్థిర చార్జీల భారాన్ని మూడు డిస్కాంల వినియోగదారులపై మోపాల్సి వస్తుంది. 17000 మి.యూ సౌర విద్యుత్‌ను కొత్త డిస్కాంకు బదిలీ చేశాక, ప్రస్తుత మూడు డిస్కాంల పరిధిలో అమలులో ఉన్న పిపిఎల ప్రకారం సగటున యూనిట్ విద్యుత్ కొనుగోలు వ్యయం పెరుగుతుంది. దానితో పాటు మూడు విద్యుత్ పంపిణీ కంపెనీల పరిధిలోని కేటగిరీల వినియోగదారులకు యూనిట్‌కు కాస్ట్ ఆఫ్ సర్వీస్ (సిఒఎస్) పెరుగుతుంది. తత్ఫలితంగా ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీగాని, చార్జీలుగాని, రెండూగాని పెరుగుతాయి.వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పొందుతున్న వినియోగదారులకు ఏ ప్రాజెక్టుల నుండి ఎంత విద్యుత్‌ను ఏ ధరలకు కొంటున్నారు? ఏ డిస్కాం ద్వారా విద్యుత్ సరఫరా చేస్తున్నారనే వాటి వల్ల ఉచిత విద్యుత్ విధానం కొనసాగినంత కాలం తేడా ఏమీ ఉండదు. అయితే, విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణ, నేరుగా ప్రయోజనం బదిలీ (డిబిటి) అమలు జరిగితే పర్యవసానాలు ఎలా ఉంటాయనేది చూడాలి. ప్రైవేటు డిస్కాంలను మోడీ ప్రభుత్వ విధానం ప్రకారం అనుమతిస్తే, వాటి పరిధిలో వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ పంపిణీ చేయాల్సిన బాధ్యత కొత్త డిస్కాం ఏర్పాటు వల్ల వాటికి ఉండదు. అధిక లాభాలు వచ్చే ప్రాంతాల, కేటగిరీల వినియోగదారులు ప్రైవేటు డిస్కాంల పరిధిలోకి వచ్చే మేరకు ప్రస్తుత మూడు డిస్కాంల డిమాండు ఆ మేరకు తగ్గి, మిగులు విద్యుత్, దానితో ముడిపడిన భారాలు వినియోగదారులకు పెరుగుతాయి. క్రాస్ సబ్సిడీ ఆదాయం, లాభాలు తగ్గుతాయి. మెరిట్ ఆర్డర్ డిస్పాచ్ సూత్రం ప్రకారం ప్రధానంగా ఎ.పి జెన్కో థర్మల్ ప్రాజెక్టుల విద్యుత్ ఉత్పత్తి తగ్గించాల్సి వస్తుంది. జెన్కో, డిస్కాంలకు సిబ్బంది అవసరం తగ్గి, వారి ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడుతుంది. అవి ఆర్థిక సంక్షోభంలో పడే ముప్పు ఏర్పడుతుంది.కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ 2005 జూన్ 8న జారీ చేసిన విద్యుత్ నిబంధనల ప్రకారం, సిఇఆర్‌సి నిర్ణయించిన చార్జీలను రాష్ట్ర కమిషన్ మార్చగూడదు. సిఇఆర్‌సి నిర్ణయించిన చార్జీలను పరిగణించి సంబంధిత ప్రాజెక్టు నుండి డిస్కాంలు విద్యుత్ కొనుగోలు చేయవచ్చా అనేది రాష్ట్ర కమిషన్ నిర్ణయించవచ్చు. అయితే 'సెకి' విషయంలో సిఇఆర్‌సి చార్జీలను నిర్ణయించక ముందే ఎపిఇఆర్‌సి డిస్కాంలు ఆ విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకునేందుకు అనుమతి ఇచ్చింది. సెయిల్ పి1 నుండి 625 మె.వా విద్యుత్ కొనుగోలుకు కమిషన్ షరతులతో కూడిన అనుమతి ఇచ్చిన తీరును గత జనవరి 29న జరిగిన బహిరంగ విచారణలో మేము ప్రశ్నించగా, కొత్తగా విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకునే ముందు తమ అనుమతి పొందాలని గత కమిషన్ ఆదేశం జారీ చేసిందని, ఆ ఆదేశం చట్ట విరుద్ధమైనదని కమిషన్ చైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. అయితే, ఆ ఆదేశం ఉన్నది గనుక దాని ప్రకారం 'సెయిల్' నుండి విద్యుత్ కొనుగోలుకు షరతులతో కూడిన అనుమతి ఇచ్చామని ఆయన చెప్పారు. గత కమిషన్ ఇచ్చిన ఆదేశం చట విరుద్ధమైనపుడు, ప్రస్తుత కమిషన్ దానిని పాటించకుండా, విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకునేందుకు కమిషన్‌లో ముందస్తు అనుమతి డిస్కాంలకు అవసరం లేదని ఆదేశం ఇచ్చేందుకు అడ్డంకి ఏమీ లేదు. డిస్కాంలు కమిషన్‌లో పిపిఎ, సంబంధిత ప్రాజెక్టు పెట్టుబడి వ్యయం, చార్జీలు, ఆ విద్యుత్ అవసరాన్ని వివరిస్తూ, సంబంధిత పత్రాలతో పిటిషన్ దాఖలు చేసినపుడే, కమిషన్ వాటిని తన వెబ్‌సైట్లో ఉంచి, ఆసక్తిగల వారి నుండి నివేదనలను ఆహ్వానించి, వాటిపై బహిరంగ విచారణ జరిపి, ఉత్తర్వులు ఇచ్చే విధానం 25 ఏళ్ళుగా అమలు జరుగుతున్నది. సెయిల్, సెకి వ్యవహారాలు దానికి విరుద్ధంగా ఉన్నాయి. 'సెకి' వ్యవహారానికి సంబంధించిన పత్రాలను, ఒప్పందాలను బహిర్గతం చేయకుండా, బహిరంగ విచారణలు జరపకుండా కమిషన్ పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల భాగస్వామ్యం సూత్రాలకు తిలోదకాలిచ్చింది. చార్జీలు, ట్రూఅప్ క్లెయిములపై తప్ప మిగిలిన అంశాలపై బహిరంగ విచారణలు అవసరమని చట్టంలో లేదని తన పత్రికా పకటనలో పేర్కొన్న కమిషన్ 25 ఏళ్ళుగా ఎపిఇఆర్‌సి అనుసరిస్తున్న విధానాలను విస్మరిస్తున్నది. విద్యుత్ చట్టం-2003 ప్రకారం తన అధికారాలను వినియోగించేటపుడు, విధులను నిర్వర్తించేటపుడు, రాష్ట్ర కమిషన్ పారదర్శకత ఉండేటట్లు చూడాలి (సెక్షన్ 86(3)). కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆశ్రిత పెట్టుబడిదారీ విధానంలో అదానీ గ్రూపుకు ఎడాపెడా ప్రయోజనాలు చేకూరుస్తున్న, వాస్తవాలను మరుగు పరుస్తున్న, అక్రమాలపై వస్తున్న ఆరోపణలపై విచారణకు చర్యలు తీసుకోకుండా దాటవేస్తున్న నేపథ్యంలో 'సెకి' వ్యవహారంలో ఎపిఇఆర్‌సి వ్యవహరించిన తీరును చూడాలి.